THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 100230 సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H. 92

సంపుటి: 19 సంచిక: 10 ** హైద్రాబాద్, సోమవారం 10-1-1966, ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిభాగం	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సుచాసింగ్‌ను ఇండియాకు పంపడానికి నేపాల్ జడ్జి సిఫారసు

కాట్మండు, జనవరి 9

కైరాన్ హత్యకేసు ఉదీసింగ్ హత్యకేసు సందర్భంగా విచారణకై సుచాసింగ్‌ను భారతదేశానికి పంపించివేయుట తీర్పు జడ్జి జానక్ మన్ శేష్ఠా సిఫారసు చేశాడు.

తాను నిర్దోషినని పంజాబ్ హోంమంత్రి దర్బారాసింగ్ కొన్ని రాజకీయ కారణాలవల్ల తనపై కక్షబూని ఈ కేసులో ఇరికించ ప్రయత్నిస్తున్నాడని సుచాసింగ్ జడ్జిముందు వాదించాడు. జడ్జి ఈతని వాదనను అంగీకరించలేదు.

జనవరి పదకొండున ప్రధాని శాస్త్రి అయూబ్ తీరుగు ప్రయాణం

మార్చిమాసాంతానికి రాజ్యసభ ఎన్నికలు

ఆంధ్ర నుండి ఆరు స్థానాలకు

కొత్తఢిల్లీ, జనవరి 9

రాజ్యసభలో ఆంధ్రనుండి ఎన్నుకొనబడిన సభ్యులు, ఉక్కుగనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శులలో ఒకరైన శ్రీ యస్. శ్రీరాములరెడ్డి, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ వాయకులు. ప్రస్తుతం డిల్లీలో ఉన్న శ్రీ కూకిలేటి జనవరి పన్నెండవతేదీనాడు 78 మంది సభ్యుల పదవీకాలం ఏప్రిల్ రెండవ తేదీన అంతమవుతుంది.

కేంద్ర మంత్రులు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ జాగ్లా, శ్రీమతి లక్ష్మీమేనన్‌లతో పాటు రాజ్యసభ ఉపాధ్యక్షులు శ్రీమతి వైలెట్ అల్వా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ ఆర్. కె. పుతవ్యా, హోంశాఖ ఉపమంత్రి శ్రీ లలిత్ నారాయణ్ మిశ్రాలు కూడా తిరిగి పోటీ చేయవలసి వుంటుంది.

రాజ్యసభ ఎన్నికలు మార్చి అక్షరుకు పూర్తి కావలసి ఉంటుంది.

ఈ ఎన్నికల్లో కేరళ రాష్ట్రం పాల్గొనుటకు ఇప్పుడు వీలులేదు. ఆ రాష్ట్ర శాసనసభ ప్రస్తుతంలేకు కనుక దీనికి అవకాశం లేకుండాపోయింది. కేరళనుండి లోగడ రాజ్యసభకు ఎన్నికైన వారిలో ఇద్దరు కాంగ్రెసు సభ్యులు ఒక ముస్లింలీగ్ సభ్యుడు రిపైర్ అవుతున్నారు. కనుక ఆ మూడు స్థానాలూ ఖాళీగా వేవుంటాయి.

పదవీ కాలపరిమితి తీరిపోయిన 78 మంది సభ్యులలో 88 కాంగ్రెసువారు; ముగ్గురు స్వతంత్ర పార్టీ వారు; ఇద్దరు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ వారు; మితవాద కమ్యూనిస్టు, ప్రజా సోషలిస్టు పార్టీ, ముస్లింలీగ్ పార్టీల సభ్యులు ఒక్కొక్కరు. ఇద్దరు స్వతంత్రులు పలుగురు నామినేట్ అయినవారు.

ప్రతిపక్షాల అధీనంలోని పరిషత్‌లు, పంచాయతీ సమితులు

రాజకీయ వత్తిడికి లొంగి తొలగదోయవలదని ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 9

రాజకీయ వత్తిడికి లొంగి, ప్రతిపక్షాల నాయకత్వంలో నడుస్తున్న జిల్లా పరిషత్తులను, సమితులను తొలగించుటకు చేయవద్దని, రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వల్మిడిగోదావరి, నల్గొండ జిల్లా పరిషత్‌లబడ్జెట్‌లు ఆమోదించబడలేదని ఇలాగే రెండు పంచాయతీ సమితుల బడ్జెట్లు కూడా ఆమోదించబడలేదని తెలుపుతూ శ్రీ వెంకటేశ్వర్లు, చట్టంలోని 55 వ సెక్షను ప్రకారం జనరలు బాడీలు బడ్జెట్‌ను రాంతను చేయాలని నిర్దేశించినదిగాని, బడ్జెట్‌ను తిరస్కరించే అధికారాన్ని దానికి లేదు అని వివరించారు. చట్టంలోని అధికారాన్ని చలాయించి బడ్జెట్‌లు ఆమోదించబడకుండా అడ్డుకుంటున్నారని వివరించారు.

ఈ అస్త్రాన్ని ప్రయోగించి, అన్యులను తొలగదోయాలని చేస్తున్న ప్రయత్నాన్ని అరికట్టవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

విదేశ కంపెనీల సహకారంతో కొత్త పరిశ్రమల ఏర్పాటు

అఖిలభారత ఉత్పత్తిదారుల సంఘ సూచనలు

కలకత్తా, జనవరి 9

వ్యవసాయోత్పత్తుల కనుక అభివృద్ధికి, అయుధోత్పత్తులకు, అదుకుగా దొరికే పారిశ్రామిక ముడిపదార్థాలు ఉత్పత్తికి వినియోగపరచే పరిశ్రమలు స్థాపించుటకే విదేశ కంపెనీల సహకారాన్ని స్వీకరించాలిగాని మరెట్టి కొత్త పరిశ్రమలకు విదేశ సహకారాన్ని స్వీకరించరాదని అఖిలభారత ఉత్పత్తిదారుల సంఘ కార్యవర్గం సూచించింది.

పెద్దయెత్తున ఆహార ధాన్యాలు, రక్షణ పరికరాల దిగుమతి, విదేశ కంపెనీలకు రాయలిటీ చెల్లింపులు, భారత దేశంలోనే తయారు చేయగలిగిన యంత్ర సామగ్రి దిగుమతులే, విదేశ మారక ద్రవ్యపు కొరతకు ప్రధాన కారణమని కార్యవర్గం అభిప్రాయపడింది.

విదేశీమారక ద్రవ్యపు ఉపయోగం లేకుండా, తక్కువకాలంలో ఫలితాన్నిచ్చే వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టాలని, శాస్త్రీయ పద్ధతులపై పెద్ద యెత్తున పెద్ద పెద్ద భూఖండాలలో వ్యవసాయం అరిగేట్లు చూచుటకు వీలుగా భూ సంబంధాల చట్టాలను మార్చాలని కార్యవర్గం తీర్మానించింది.

రొడీషియాపై మరికొన్ని ఆంక్షల విధింపు అవకాశం

లండన్, జనవరి 9

లాగోస్‌లో జరుగనున్న కామన్వెల్త్ దేశాల సమావేశ ఫలితంగా రొడీషియామీద మరికొన్ని ఆంక్షలను బ్రిటన్ విధించవచ్చని కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి అర్థర్ బాటమ్లీ అన్నారు.

ఇతరులు కూడా మమ్ము అనుసరిస్తారని భావిస్తాం అని వివరించారు.

మైదా పంపక సమస్యపై పూనా బేకరీల సమ్మె

పూనా, జనవరి 9

పూనా బేకరీవారు సమ్మె చేస్తున్నందువల్ల నిన్న పూనా హోటలులో రొట్టెలు లభించలేదు.

మైదా పంపకాన్ని సహకార సంస్థల ద్వారానాగాక, బేకరీ సంఘం ద్వారా పంపిణీ చేయాలని బేకరీవారు కోరుతున్నారు.

పూనాలో 175 బేకరీలున్నాయి. వీటిలో మొత్తం 5,000 కార్మికులు పనిచేశారు.

లంచంతో లారీధీ

గయ, జనవరి 9

తూర్పు రైల్వేపై గయకిములే సెక్షన్ పై కాపలాలేనిలెవల్ క్రాసింగ్ వద్ద చెకింగు తీసుకొని వెళ్లుతున్న ఒక టక్కు రైలుఇంజను ఢీకొనగా టక్కు డ్రైవరు తీవ్రంగా గాయపడినారు.

తాష్కెంట్ చర్చలు ముగింపునకు వస్తున్న స్థితి

సోవియట్ ప్రధాని కోసిగిన్ తుది ప్రయత్నాలు

తాష్కెంట్, జనవరి 9

జనవరి 11వ తేదీన ప్రధాని శ్రీ లాల్‌బహాదుర్ శాస్త్రి తాష్కెంట్‌నుండి కాబూల్ బయలుదేరుతారు.

శ్రీ శాస్త్రి ఈ తేదీని తాత్కాలికంగా నిర్ణయించి సోవియటు ప్రధాని కోసిగిన్‌కు తెలిపారు.

తాష్కెంట్ చర్చలలో కోసిగిన్ యొక్క సుహృద్భావపూర్వక కృషి ఎంతో ప్రయోజనకారిగా ఉన్నదని భారత ప్రతినిధి తెలిపారు- జనవరి 4 వ తేదీన తాష్కెంట్ శిఖరాగ్ర సంప్రదింపులను భారత పాకిస్తాన్ సోవియట్ నాయకుల ఉపన్యాసాలతో ప్రారంభించినప్పటి నుండి ముగింపుసమావేశం ఏర్పాటుగూడా జరుగుతుందో లేదో తెలియదు-

పాక్ ప్రతినిధివర్గం మొండివైఖరి

తాష్కెంట్ చర్చలలో కాశ్మీర్ వివాదం ప్రధానాంశం కావాలన్న పాకిస్తాన్ నాయకుల మొండి పట్టు ఈసమావేశం విజయావకాశాలను పన్నగించేస్తున్నది. పాకిస్తాన్ ప్రతినిధివర్గం తమ ఈ పదివాదాన్ని వదలనిది తగు ఫలితాలు లభిస్తాయని ఆశించడానికి వీలులేదు. ఏ పక్షపు స్వప్రయోజనాలకైనా అభిప్రాయోగానికి దిగకూడదన్న ప్రాతిపదికను గూడ అంగీకరించుటకుపాకిస్తాన్ ప్రతినిధులు సుముఖంగాలేదు

నేడు సోవియట్ ప్రధాని కోసిగిన్ ప్రధాని శాస్త్రి ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌లతో వేర్వేరుగా రెండుమార్లు కలిసి మాట్లాడారు. వీరి సంప్రదింపులు ప్రధాని శాస్త్రితో రెండుపర్యా గంటలు సాగాయి.

నేడు భారత విదేశాంగ మంత్రి స్వర్ణ సింగ్ పాక్ విదేశాంగ మంత్రి భుట్టోగూడా కొద్దిసేపు కలిసి మాట్లాడారు. వీరి సమావేశం ఎక్కువసేపు కొనసాగలేదు.

ఇండియా-పాకిస్తాన్ నాయకులతో సోవియట్ ప్రధాని కోసిగిన్ సంప్రదింపుల అనంతరం ప్రతిపక్ష ప్రతినిధులతో పాక్ ప్రతినిధి అల్తాఫ్ గౌహర్ మాట్లాడుతూ నేటి సంప్రదింపులు చాలా ముమ్మరంగా సాగాయని ఉభయులూ సన్నిహితం చేయడానికి ప్రయత్నం జరుగుతున్నదని తెలిపారు.

ఈ సంప్రదింపుల ముగింపు తర్వాత సమష్టి ప్రకటనఅంటూ విడుదల చేయబడుతుందో అన్నప్రశ్నకు గౌహర్ అట్టి ప్రకటన తప్పకుండా చేయాల్సిన అగత్యమేమున్నదన్నారు. ఇంకా ఆ విషయాన్ని ఆలోచించలేదని చెప్పారు.

ఇండియా పాకిస్తాన్ల మధ్య కాశ్మీర్ ప్రధాన వివాదాంశమన్నారు. పై నా భారతదేశానికి కాశ్మీరు అందజేసిన పత్రం ఇండియాపాకిస్తాన్ వివాదం పై బ్రిటన్ ప్రధాని విల్సన్ సోయల్ బేకర్‌కు పంపిన సమాధానం గూర్చి ప్రతిపక్షప్రతినిధులు ప్రశ్నించగా వారి వివరాలు తమకు తెలియవన్నారు.

పై విషయ ఒప్పందాలలో పాకిస్తాన్ సత్యత్వంగూర్చి అడుగగా అవి రక్షణ ఒప్పందాలని చెప్పారు. ఎవరికి వ్యతిరేకంగా ఈ ఒప్పందాలనగా దురాక్రమణకు వ్యతిరేకంగాఅని అన్నారు.

తాష్కెంట్ చర్చలగూర్చి విడుదల చేసే సమష్టి ప్రకటనపై కొన్ని విభేదాలు పొడసూపగా సోవియట్ ప్రధాని కోసిగిన్ సమన్వయపరచడానికి చాలాకృషిచేశారు-కోసిగిన్ నేడు ఇండియా పాకిస్తాన్ నాయకులతో 14 గంటలు సంప్రదించాడు- దాదాపు మధ్యాహ్న రాత్రి భోజనాలుగూడా విస్మరించారు- ఈరాత్రి మళ్ళీ ప్రధాని శాస్త్రిని కలుసుకున్నాడు-

మంగళవారంనాడు ప్రసిడెంటు అయూబ్‌కూడా తాష్కెంటునుండి స్వదేశానికి తిరుగుబడేతారు.

తుది సంప్రదింపులకు రేపు ఒక్క దినమే మిగిలియున్నదన్నారు-

హైదరాబాదు-జగిత్యాల ఎక్స్‌ప్రెస్ హైదరాబాదు-కరీంనగరు డీలక్సు బస్సులు

జనవరి 16 వ తేదీనుండి నడిచే వేళలలో మార్పులు

హైదరాబాదు, జనవరి 9

హైదరాబాదు-జగిత్యాల ఎక్స్‌ప్రెస్ బస్సు, హైదరాబాదు-కరీంనగరు డీలక్సు బస్సులు జనవరి పదవతేదీనుండి దిగువ ఉదహరించిన కాలమానం ప్రకారం నడుస్తాయి.

జగిత్యాల ఎక్స్‌ప్రెస్ బస్సు హైదరాబాదులో ఉదయం 7-30 గంటలకు బయలుదేరి జగిత్యాల మధ్యాహ్నం 1-30 కు చేరుతుంది ఇది సాయంత్రం 4 గంటలకు జగిత్యాలలో బయలుదేరి రాత్రి 10-15 గంటలకు హైదరాబాదుకు చేరుతుంది.

డీలక్సు బస్సు, హైదరాబాదులో ఉదయం 9 గంటలకు బయలుదేరి కరీంనగరు మధ్యాహ్నం 1-15 గంటలకు చేరుతుంది ఇది సాయంత్రం 4 గంటలకు కరీంనగరులో బయలుదేరి రాత్రి 10-10 గంటలకు హైదరాబాదు చేరుతుంది.

నేత్రదృష్టిపై పోషకాహార లోపం ప్రభావం

జాతీయ గోష్ఠికి కేంద్ర ఆరోగ్య మంత్రిణి ప్రారంభోత్సవం

హైదరాబాదు, జనవరి 9

పోషకాహారలోపం పాటిలు కొరతవల్ల ప్రమాదకరమైన 3 న్ని నేత్ర వ్యాధులు సంక్రమిస్తాయని మన దేశంలో కంటి వ్యాధుల పెరుగుదలకు ఇదే కారణమయి ఉండవచ్చునికేంద్ర ఆరోగ్యమంత్రిణి డా. సుశీలా నయ్యర్ ఇక్కడపేర్కొన్నారు.

కండ్లపై పోషక పదార్థాలలేమి ప్రభావం గూర్చి స్థానిక పరోక్షనేత్ర ఆస్పత్రిలో జాతీయ గోష్ఠికి డా॥ నయ్యర్ ప్రారంభోత్సవంచేశారు. ఈ గోష్ఠికి నేత్ర వైద్యులేకాక పోషకాహార నిపుణులు దేశపు అన్ని ప్రాంతాలనుండి హాజరవుతున్నారు. ఈ గోష్ఠిని జాతీయ అంధత్వ నివారణ సంస్థ యేర్పాటుచేస్తున్నది.

మధ్యప్రదేశ్‌లోని భానివద్ద గాంధి శిక్షణశిబిరంలో గత సంవత్సరం ఉంచిన తూర్పుపాకిస్తాన్ నుండి వచ్చిన గాంధి శిక్షులలో న్యూట్రిషనల్ ఆంప్లియోపియా అనువ్యాధి వ్యాపించి (కనుగుడ్డు దృష్టి నశించేవ్యాధి) చూపులోల్పోయారని కేంద్ర ఆరోగ్యమంత్రిణి వెల్లడించారు. విగూపు విటమిన్లు లేక కొన్ని ప్రాంతాల్లోనివల్ల యీవ్యాధి వస్తుంది.

పెరిగే జనాభాతోపాటు ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగాలని జీవన సౌకర్యాల స్థాయి పెరుగాలని అప్పుడే నేత్ర వ్యాధులు తగ్గుతాయని డా॥ నయ్యర్ అభిప్రాయపడినారు. కండ్లలో దుర్మాంసం పెరిగే వ్యాధి గూర్చి అస్సాం పంజాబ్ రాష్ట్రాలలో జరిపిన సర్వే ఫలితాల వివరించారు. వీరు దక్షిణాదిరాష్ట్రాలలో కార్మికులందు 18 నుండి 20 శాతం మందికి రేతిటి వ్యాధి కలదని కేంద్ర ఆరోగ్యమంత్రి తెలిపా

రాష్ట్ర తంతి తపాలా ఉద్యోగుల వార్షిక సమావేశం

హైదరాబాద్, జనవరి 9

అఖిల భారత తంతి తపాలాశాఖ బాలిక తరగతి ఉద్యోగులు, పోస్టు మెన్‌ల సంఘ ఆంధ్రశాఖ వార్షిక సమావేశము కుల్బర్గాలో జరిగింది.

ఆంధ్ర సర్కిల్ పోస్టల్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ జాతీయ పతాకావిష్కరణచేశారు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ టి. రామస్వామి సంఘ పతాకాన్ని ఎగుర వేశారు.

రాష్ట్రము అంతటినుండి సమావేశానికి 150మంది ప్రతినిధులువచ్చారు.

లక్ష్మణ్‌అను నిరుద్యోగి హత్య

హైదరాబాద్, జనవరి 9

ఎగ్జిబిషన్ మైదానం సమీపంలో పదో గిల్లికజ్జా పెట్టుకొని మహ్మద్ అనువ్యక్తి ఆతని సహచరుడు లక్ష్మణ్ అను నిరుద్యోగిని పొడిచి చంపారు. లక్ష్మణ్ ఉద్యోగాన్ని సంపాదించే ప్రయత్నంలో ఉన్నాడని ఎగ్జిబిషన్ మైదానం సమీపంలోకిరాగా మహ్మద్ ఆతని సహచరులిరువురు సంబంధం ఏర్పడిందని వీరుకూడా పడటంతో పొడిచారని తెలుస్తున్నది. నగరపోలీసు ఈ ఇరువురిని అరెస్టుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.

భారత-రష్యా ప్రధానుల సంప్రదింపులు

తాష్కెంట్, జనవరి 9

భారత-పాకిస్తాన్ సంప్రదింపులు ప్రతిష్టంభనలోపడిన సమయంలో, భారత ప్రధాని శ్రీ శాస్త్రి, రష్యా ప్రధాని కోసిగిన్ ఉదయం సమావేశములు జరిపారు.

సరిహద్దు ఉల్లంఘనలు అవకపోతే, ప్రతీకార చర్యలు జరుపుతానని పై నా పంపిన వత్రపు విషయాలను వీరిరువురూ చర్చిస్తారని అభిజ్ఞులు భావిస్తున్నారు.

జనవరి 14 న కవి సమ్మేళనం

హైదరాబాద్, జనవరి 9

తిరుసంగాంతి మిలాప్ సందర్భంగా, హైదరాబాద్ సహకార యూనియన్ వారు జనవరి 14 వ తేదీ సాయంత్రం 4 గంటలకు కవి సమ్మేళనము సమర్పాటుచేశారు, ఇందులో ప్రముఖ రచయితలు పాల్గొంటారు.

ఈ సమయంలో రచయితల సహకార సంఘాన్ని ఏర్పాటుచేసే విషయాన్ని చర్చిస్తారు.

ఐహిరంగ స్థలాలలో పతంగుల ఎగురవేతపై నిషేధం

హైదరాబాదు, జనవరి 9

హైదరాబాదు సిటీ పోలీసు చట్టం 66 (1) సెక్షన్ ప్రకారం వీధులలో గాని, ఇతర పబ్లిక్ స్థలాలలోగాని పతంగులు ఎగురవేయరాదని నగర పోలీసు కమిషనరు ఉత్తరువులు జారీచేశారు. దీనిని ఉల్లంఘించినవారిని ప్రాసిక్యూట్ చేస్తారు.

తలిదండ్రులు, తమపిల్లలు ఈ నిబంధనను ఉల్లంఘించకుండారు, రోడ్డు ప్రమాదాలకు తమ పిల్లలు కారకులు కాకుండానూ చూచుకోవ్వని నగర పౌరులకు వీరు విజ్ఞప్తిచేశారు.

ఐదేండ్లలో ఆహార స్వయంసమృద్ధి సాధన

టెలివిషన్ ఇంటర్వ్యూలో భారత ఆహార మంత్రి వివరణ

వాషింగ్టన్, జనవరి 9

1967 వ సంవత్సరానికి భారత దేశం దిగుమతి చేసుకునే ఆహార ధాన్యాల పరిమాణాన్ని ఇరవైలక్షల టన్నులు తగ్గించుకొంటుందని ఒక టెలివిషన్ ఇంటర్వ్యూలో ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

అదుపసంవత్సరాల తర్వాత అనలు ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకొనవలసిన అవసరమే ఉండదని కూడా మంత్రి చెప్పారు.

భారత మంత్రి అమెరికాలో ఉన్న సందర్భంలో ఈ ఇంటర్వ్యూ రికార్డు చేయబడింది.

గత రెండు సంవత్సరాలుగా భారత దేశం దాదా 60 లక్షల టన్నులు దిగుమతి చేసుకొంటున్నదనీ, వర్షాభావం చేత పంటలుపోయి, ఇప్పుడు కోటి టన్నులు అధికంగా దిగుమతి చేసికొనవలసి వచ్చిందనీ వివరించారు.

భారత వ్యవసాయాన్ని అధునాతన శాస్త్రీయ పద్ధతులకు మరల్చుటే ప్రధాన సమస్య అని వివరించారు.

ముక్తసరిగా రిపబ్లిక్ దినోత్సవ నిర్వహణ

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయ ప్రకటన

హైదరాబాదు, జనవరి 9

ఈ సంవత్సరం జనవరి 26 వ తేదీన జరిగే రిపబ్లిక్ ఉత్సవాలను హంగూ ఆర్భాటాలు లేకుండా ముక్తసరిగా జరుపాలని ప్రభుత్వం నిశ్చయించింది.

"బాటింగ్ రిబిటీ" కార్యక్రమం మాత్రం జనవరి 28 వ తేదీన పరేడ్ మైదానంలో జరుగుతుంది. మామూలుగా జరిగే పెరేడ్స్ ఈ సంవత్సరం జరుగవు.

27 వ తేదీ సాయంత్రం 5 గంటలకు బాటింగ్ రిబిటీకు రిహార్సలు జరుగుతుంది.

విరివిగా మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం

ప్రభుత్వ అధికార ప్రతినిధి వివరణ

హైదరాబాదు, జ 9

ఐదువేల మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రస్తుతం నిర్మాణంలో వున్నాయి. 700 ప్రాజెక్టుల నిర్మాణానికి అనుమతి సిద్ధమై ప్రభుత్వ అనుమతికై ఎదురుచూస్తున్నాయి. మరిన్ని ప్రాజెక్టుల నిర్మాణాన్నిగూర్చి దరాప్తు జరుగుతున్నది.

ఈ విషయాన్ని అధికార ప్రతినిధి ఒకరు ప్రతినిధులకు చెప్పారు. బాలవ్రణాలలో మైనరు ఇరిగేషన్ పథకాలకు 27 కోట్ల రూపాయలు కేటాయించబడినాయనికూడా ఈ ప్రతినిధి చెప్పారు.

గత రెండుసంవత్సరాలుగా మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం విరివిగా సాగుతున్నదనీ, వీటివల్ల పొమ్ము ఇవ్వటం ప్రభుత్వానికి ఇబ్బందిగా తయారయినదనీ అన్నారు.

ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే 88 లక్షల ఎకరాల కొత్తభూములకు సాగునవసతి లభిస్తుంది.

పైన పేర్కొనబడిన ప్రాజెక్టులన్నీ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ఆధీనంలో ఉన్నవి మాత్రమే కేర్పడ్డాయి.

ఏడు సంవత్సరాల కఠినశిక్ష

పలూరు, జనవరి 9

ఒక భూమివివాదంలో అయ్యారం రాంతారావును హత్యచేసినందుకు పలూరు సెషన్స్‌జడ్జి విరాటరాజుకు ఏడు సంవత్సరాలకఠినశిక్ష విధించారు.

ఇస్తామన్న ప్రభుత్వ సహాయాన్ని వాడుకొనలేని దుస్థితి

హైదరాబాదు, జనవరి 9

నగరంలోని పేద సహకార సంస్థ అయినా లారీలు నడపటానికి పూనుకుంటే, రెండులక్షల రూపాయలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాని సంవత్సరం గడచినా ఈపథకానికి అర్థంధనలేదు రాలేదు.

ఈ విషయాన్ని సహకారశాఖ మంత్రి శ్రీ రామస్వామి ప్రతినిధులకు చెప్పారు. డ్రైవర్లు, క్లీనర్లుకలిసి ఇట్టి సహకార సంస్థను నడ్పగలవచ్చని. వారు 15 వేల రూపాయలు వసూలుచేయగలిగితే, ప్రభుత్వం ఇచ్చే సహాయాన్ని వినియోగించుకుని లారీలను నడుపవచ్చనీ మంత్రి అన్నారు.

15 కిలోల గోధుమల్లో 160 గ్రాములరాళ్లు

హైదరాబాదు, జనవరి 9

గన్‌ఫౌండ్రీలో నివసించే ఒక వ్యక్తి రేషనింగ్ కార్డుపై 15 కిలోలగోధుమలెత్తుకోగా అందు 160 గ్రాముల ఎర్ర రాళ్లు వెళ్లాయి. ఇవికాక ఈ గోధుమలలో రాళ్ళపొడి కలుపబడిన ఇతర వెత్తా ఎలాగూ ఉన్నది.

చట్టబద్ధమైన రేషనింగ్‌ను ప్రవేశపెట్టే తేది సమీపిస్తున్న కొద్దీ దొరికే రేషను ధాన్యాలు వానిణ్యాత్మక గూర్చి ప్రజలలో ఆందోళన హెచ్చుతున్నది.

తిరువేండంలో ఉపాధ్యాయుల నిరసన ప్రదర్శనము

తిరువేండం, జనవరి 9

వేతన కమిషన్ సిఫార్సులు తమకు అన్యాయం చేసిందనీ, దానికి నిరసన సూచనగా బాల్బువేలమంది ఉపాధ్యాయులు రాజభవన్ముందు ప్రదర్శన చేశారు.

ప్రదర్శకులలో 400 మంది మహిళాలుకూడా అన్నారు.

రాష్ట్రంలోని 11 వేల విద్యాలయాలలో లక్షపదివేల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.

3వేల ఇండోనీషియన్ యూనివర్సిటీవిద్యార్థుల తొలగింపు

జకార్తా, జనవరి 9

గత అక్టోబర్ మొదటితేదీన జరిగిన విఫల విప్లవంలో సంబంధం కలదన్న కారణముగాఅధ్యాపకులతోనిమూడు వేల విశ్వవిద్యాలయ విద్యార్థులు డిస్మిస్ చేయబడినారు. వీరుగాక ఈ విశ్వవిద్యాలయపు 115 మంది లెక్చరర్లు అధికారులు గూడా ఉద్యోగాలనుండి తొలగించబడినారు.

నోల్ బేకరుకు బ్రిటిష్ ప్రధాని ఇచ్చిన సమాధానం

కాష్మెంటులోని పాకిస్తాన్ ప్రతినిధివర్గం పైదాని ప్రభావం

తాష్కెంట్, జనవరి 9

ఫిలిప్ నోల్ బేకరుకు బ్రిటిష్ ప్రధాని విల్సన్ ఇచ్చినసమాధానాన్ని ప్రకటించటంవల్ల, తాష్కెంటు సమావేశంలో రాజీలేని వైఖరిని అవలంబించుటకు తగిన ప్రోత్సాహాన్నిచ్చిందని అభిజ్ఞులు భావిస్తున్నారు.

పరిగ్గా తాష్కెంటు సమావేశం జరుగుతున్న తరుణంలో ఇది ప్రకటించబడటం చేత పాకిస్తాన్ ప్రతినిధివర్గము పెట్టుచేయటం ప్రారంభించిందని భావిస్తున్నారు.

బారాములాలో అగ్ని ప్రమాదం

నూరు ఇండ్లు, 150 దుకాణాలు దగ్ధం

శ్రీనగర్, జనవరి 9

ఇక్కడికి 84 మైళ్ల దూరంలో గల బారాములాలో అగ్ని ప్రమాదంవల్ల నూరుఇండ్లు, 150కైగా దుకాణాలు ధ్వంసమైనాయి. మూడుగంటల ప్రయత్నం మీద పౌర మరియు సైనిక అగ్ని నిర్వాపక దళంవారు మంటలు చల్లార్చగలిగారు. ఈ అగ్ని ప్రమాద కారణం ఇంకా తెలియరాలేదు.

అగ్ని ప్రమాదం

హైదరాబాద్, జనవరి 9

శ్రీకాకుళంజిల్లా నెమలిగాడంలో 18 ఇండ్లు అగ్నిప్రమాదంవల్ల ధ్వంసమైనవి.

మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం

హైదరాబాదు, జనవరి 9

లోగడ జాయిదాడిన నగర మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం పదవ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు కార్పొరేషన్ హాలులో జరుగుతుంది, 1966-67 వ సంవత్సరపుబడ్జెట్ అంచనాలపై సెలెక్టుకమిటీ సిఫార్సులు సమావేశంలో చర్చించబడతాయి,

---

విమల్ రాయ్‌పై రక్షణ మంత్రి సంతాపం

కొత్తఢిల్లీ, జనవరి 9

ప్రఖ్యాత ఫిల్మునిర్మాత, డైరెక్టరు అయిన విమల్ రాయ్‌మరణానికి రక్షణ మంత్రి శ్రీ చ్యవన్ తమ సంతాపాన్ని ప్రకటించారు.

తమ సంతాపసందేశాన్ని టాష్కెంట్ నుండి, విమల్ రాయ్ పత్నికి కేబుల్ ద్వారా మంత్రి పంపారు.

మీ భర్త మరణంవల్ల భారతదేశం మహాకళాత్మిని కోల్పోయిందని ఆదేశంలో శ్రీ చ్యవన్ అన్నారు.

చూడండి

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం, హైద్రాబాద్

1966 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

నేడే- స్త్రీల రోజు

ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో పురుషులకు ప్రవేశం లేదు. స్టాల్స్‌లో కొద్ది మంది పురుషులు మాత్రమే వుండగలరు. స్త్రీలు చిన్న కాగితంపై అడ్రసు వ్రాసి తమ పిల్లల జేబులలో వుంచవలెను.

(EX 66-20)

బాబాలో సుందరమైన పట్టు చీరలు

INN

నీలకంఠం నర్సములు

బట్టల దుకాణం

సికింద్రాబాద్ నంబరు 1 హైదరాబాద్. ఫోన్: 41907

నేపా పునీటి వినియోగములో ఆధునిక పద్ధతులు

మద్రాసు నిపుణుని పర్యటనానుభవం

న్యూఢిల్లీ, జనవరి 9

"నూతిలో నీళ్లున్నంతవరకు మంచి నీటి బాధలేదు" అన్నది పాతసామెత. కాని ఈనాడు ఇండియాలో వ్యవసాయ నిపుణులు ఎదుర్కొంటున్న సమస్య ఇంతకంటె విస్తృతమైనది. ప్రమయినది- ఇండియాలో అవసరముగా ఆహారోత్పత్తిని హెచ్చించే కార్యక్రమంతో సంబంధమున్న ముగ్గురుసాంకేతికులు ఇటీవల అమెరికాలో అయిదునెలలకు పైగా ఉండి అక్కడి ఆధునిక నేదవ్వు నీటిపారుదల పద్ధతులు పరిశీలించారు.

"అమెరికావెళ్ళి చూచిన తరువాత, ఇండియాలో మనం మన నేదవ్వు నీటి ఆధారాలను సఫలముగా వినియోగించుకొనటము లేదన్న భావం నాకు కలిగింది" అని మద్రాసు ప్రభుత్వ వ్యవసాయ శాఖకు చెందిన శ్రీ యస్. నవదముత్తు అన్నారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఆయన ఇండియాలో నీటిఆధారాలు పుష్కలముగా ఉన్నాయన్నారు. ఒక్కమద్రాసు రాష్ట్రములో ఏటా 80 దుక్కుల వర్షం (40 అంగుళాలు) పడుతుందని ఆయన ఉదాహరణగా చెప్పారు- అయితే ఈ వర్షాలు కావలసినప్పుడు కాకుండా అకాలములో అకస్మాత్తుగా వచ్చి గుమ్మరించి పోతుంటాయి- అందువల్ల మొత్తం వ్యవసాయ భూమిలో 46 శాతమే పల్లపు సాగునీరు పుస్తారి నీరు మొక్కువ యినందున కొన్ని పొలాలు మునుగుపోతున్నాయి, చవుడు పడుతున్నది, అని చెప్పారాయన.

మొత్తం మీద దేశము అంతటా పరిస్థితి ఇంచుమించు ఇట్లానే ఉన్నదిదేశములో సాలుసరి వర్షపాతం మొత్తములో 80 శాతం నాలుగు నెలల్లో పడుతుంది. "కావలసినప్పుడు రాదు- అవసరము లేనప్పుడు వచ్చి పొడుచేస్తుంది" అని వీరు ప్రభుత్వ అధికారి ఇజుజల్ హక్ అన్నారు.

"పొలానికి ఎప్పుడు యెంతనీరు పెట్టటం మంచిది అనే విషయములో మేము అమెరికాలో చాల ఉపయోగకరమయినవిషయాలు తెలుసుకొన్నాము" అన్నారు శ్రీ నవదముత్తు ఇండియాలో సాధారణముగా రైతులు పొలాలకు నీరు యెక్కువగా పెడుతుంటారు అది మంచిదనే భ్రమతో అట్లా చేస్తుంటారు అన్నారాయన- అయితే అదిమంచిదికాదనీ, శాస్త్రరీత్యానీరు పెడితేవంటకాలు అధికదిగుబడులు వస్తాయనీ రైతులు తెలుసుకొన్నారు.

ఇండియాలో భారీ వర్షపాతాలు ప్రపంచ భూసార రక్షణ శాస్త్రవేత్తలకు ఒక సవాలుగా ఉంటున్నవి. "ఉన్నట్టుండి ఉధృతముగా వచ్చివడి పొలాలలో సారాన్ని పూడ్చుకుపోతుంది" అని శ్రీ హక్ అన్నారు.

ఇండియా సమస్యలు బాగా తెలిసిన ఒక అమెరికన్ ఇంజనీర్ ఇట్లా అన్నారు. మీ భూసార రక్షణకు గట్టిచర్యలు తీసుకోకపోతే మీకు చివరకు నేదవ్వు నీటిపారుదల యేర్పాటుకు మిగిలేది ఏడి వుండదు- వర్షపు నీటి విషయములోనూ యిది వర్తిస్తుంది".

ఈ భూసార రక్షణ కృషిలో భాగముగా ఇరిగేషన్ నిపుణులు నేల పటాలు పట్టి దాళ్ళపొడవు యెంత ఉండాలన్నది పరిశీలన గావిస్తున్నారు. వర్షపునీటికి భూసారం కొట్టుకుపోకుండా నిరోధించే కాంటూరు పద్ధతి దుక్కిదున్నువద్ధతులు ఈ భారతీయ వ్యవసాయ నిపుణులకు అనక్తి కలిగించాయి - లిటిల్ రాక్ (అర్కన్సాస్) లో కాంటూరు దాళ్ళలో నాటిన వరి పంట వీరు చూచారు- విమానాలను క్రిందుగా నడుపుతూ విత్తనాలు జల్లుతారు- అక్కడ "రైతులు ఎకరాకు పగటుకు 4వేల కూలీల పరిపంచిస్తున్నారు- ఇండియాలోకూడా ఈ పద్ధతిని చక్కగా అనుసరించ వచ్చు" అన్నారు శ్రీ హక్.

అమెరికా అనాథాలో నూటికి పది మంది మాత్రమే వ్యవసాయ రంగములో పని చేస్తున్నారు- ఇండియాలో దాదాపు నూరింట 80 మంది ఈరంగములో ఉన్నారు అని అంటూ శ్రీ నవదముత్తు, "వీరికి మనం శాస్త్రీయ పద్ధతులనుగురించి నేర్పాలి- ఇది అందరికీ తెలియచేలాగా చూడాలి- ఒక్క అంగుళం నేలకూడా వృథా కాకుండా మనం చూచుకోవాలి" అన్నారాయన.

ఇరిగేషన్ నిపుణులకిగల ఉపకరణాలలో కార్టోగ్రాఫిక్ (పటాలతయారి) ఒకటి- అమెరికా వ్యవసాయ శాఖ కాలిఫోర్నియా భూసార రక్షణ విభాగం, సాంకేతిక భూసార, జలాధారాల సంరక్షణ విభాగం వారికి అమెరికా అంతటా అన్ని కార్టో గ్రాఫిక్ శాఖ కార్యాలయాలున్నాయి- శ్రీ నవదముత్తు ఫోటోగ్రఫీ (డిస్కస్) కార్టోగ్రాఫిక్ కార్యాలయం చూచారు-ఇది దక్షిణాది రాష్ట్రాలకు ఉపయోగపడుతున్నది- ఆకాశమునుంచితీసిన ఫోటోగ్రాఫులు, నేల పటాలు, పెద్దసైజు భూస్వరూప పటాలు ఈ కార్యాలయం వారు తయారుచేస్తారు.

ఈశాఖ ఎట్లా పనిచేస్తుంది. యిది రైతులకు ఎట్లా తోడ్పడుతుంది- ఒక రైతు యిటువంటి పటం కావాలని అడిగాడనుకోండి, మొదట భూసార రక్షణ కార్యాలయం ప్రతినిధి ఒకరు ఆ రైతు పొలంవద్దకువెళ్ళి చూచి దాని నీటినీరు ఉన్నదీలేదీ చూస్తారు- ఆ తరువాత నేలలరకాలు పరీక్షించేవారు, నేలల లోతులు, వాటి లక్షణాలు పరిశీలిస్తారు- నేల పటాలు స్వరూపము నేలకోత, మురుగుపారుదలకు గల అవకాశాలు చూస్తారు- వీటిలో నేల స్వరూపపటం రూపొందిస్తారు. ఈ "పటం" సహాయముతో ఒక ఇంజనీరు ఆ పొలానికి పద్ధతి ఇరిగేషన్ మంచిదో నిర్ణయిస్తారు

ఈ పటాల తయారీవల్ల అమూల్యమయిన సమాచారం త్వరగా, చౌకలో లభిస్తుంది- "మనకుకూడా అట్లా కావాలి అయితే దానికి కావలసిన సామగ్రి ఆ పనిచేసేవిబ్బంది, వాటిని రైతులకు విడమర్చిచెప్పే నిబ్బంది కావాలి" అన్నారు శ్రీ నవదముత్తు.

"అచ్చంపేట తాలూకాలో తుఫాన్ గ్రామదాన యాత్ర"

మహబూబ్‌నగర్, జనవరి 9

అచ్చంపేటతాలూకా మహబూబ్ పరిసర గ్రామాలలో 1 వ జనవరినుండి 4 వ తేదీవరకు తుఫాన్ యాత్రలు నిర్వహింపబడినవి. శ్రీ పి. హన్మంతరావు, ఎం. పి. శ్రీ సురభిశర్మ జిల్లా సర్వోదయమండలి అధ్యక్షులతోపాటు శ్రీ వి రామాచారి ఎక్స్ ప్రెసిడెంట్ సమితి మున్నూరు కె. వి. రెడ్డి జి. సర్వసేవా సంఘ ప్రతినిధి యాత్రలో పాల్గొన్నారు. అధ్యక్ష కార్యదర్శి ఆదేశానుసారం ఈ జిల్లాలో (140) గ్రామదానాలు తుఫాన్ కార్యక్రమం సందర్భంగా సంపాదించవలసియున్నది. ఈ యాత్రలో అచ్చంపేట వెంకటేశ్వరం మున్నగు పదకొండు గ్రామాలలో బహిరంగసమావేశాలుజరిగి ప్రజలకు గ్రామదాన తత్వాన్ని వివరించడం జరిగింది. 9 గ్రామాలు దానపత్రములు సమర్పించి గ్రామ స్వరాజ్యమును ప్రకటించింది. ఈ గ్రామాలలో నవ నిర్మాణ కార్యక్రమాన్ని వెంటనే అమలుజరుపగలమని అందుకు అవసరమైన సన్నాహాలు జిల్లా సర్వోదయమండలి పారంభించినది. గాంధీ నిధి కార్యకర్త శ్రీ కనకయ్యశాస్త్రి సర్వే పని పారంభించినారు. తేది 15 తరువాత ఈ గ్రామాలలో గ్రామ పథకాలు ఏర్పాటుచేయుటకు ఆ ప్రదేశ్ సర్వోదయమండలి అధ్యక్షులు శ్రీ భాయి ప్రతాపరెడ్డి కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగింది- ఈ తాలూకాలో ఈ గ్రామదాన కార్యక్రమాలను జిల్లా సర్వోదయమండలి తరపున శ్రీ పరశురాం శ్రీ వి- రామాచారి నిర్వహిస్తారు-

---

ఉత్తమ గ్రంథాలకు బహుమతులు

మధ్యప్రదేశ్ శాసన సాహిత్య పరిషత్తు వారిచే

భోపాల్, జన 9 (యు పి ఎస్.)

గత సంవత్సరం ప్రచురితమయిన ఉత్తమ గ్రంథాలకు, అప్రచురిత గ్రంథాలకు సుమారు 28,100 రూపాయలు బహుమానముగా పంచిపెట్టటానికి మధ్యప్రదేశ్ శాసన సాహిత్య పరిషత్తు నిర్ణయించింది.

ఈ బహుమానాల్లో పదకొండు అఖిల భారత స్థాయిలో ఉంటాయి ఈ పదకొండులో ఒకటి "కౌటిల్య పురస్కార్" అనేపేరుతో మిలటరీ శాస్త్రములోగాని, రాజనీతిలోగాని ఉత్తమ గ్రంథానికి వేయి రూపాయల బహుమానము ఇవ్వబడుతుంది. ఇదిగాక 17 రాష్ట్ర బహుమతులు ప్రముఖ జ్ఞాన రచనకు 800 రూపాయలు చొప్పున పది బహుమతులూ ఉంటాయి.

హిందీ, సంస్కృత నాటకాలలో ఉత్తమమైన నాటకానికి తులసీ పురస్కార్, మహాకవి కాళిదాస్ పురస్కార్ అనే పేరుతో ప్రతిదానికి రెండువేలయిదు వందల రూపాయలు ఉత్తమ భాషా కావ్యానికి దేవ పురస్కార్ అనే 2,100 రూపాయల బహుమతి ఇవ్వబడుతుంది.

"నేఫా"లో పాలన వికేంద్రీకరణ

న్యూఢిల్లీ జనవరి 9 (యు- పి- యస్-) నేఫా మండలములో పాలనసౌలభ్యాన్ని వికేంద్రీకరణం చేయటానికి కేంద్ర హోం మంత్రిత్వశాఖ యోచిస్తున్నదని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది. యీ విషయములో పార్లమెంటులో నేఫా ప్రతినిధి శ్రీ డి- ఎరింగ్‌తో ప్రభుత్వం ఏర్పరచిన సంఘము వారు, తమ నివేదికను అందజేస్తూ, స్వల్పపాలన కేంద్రాలలో ప్రజా సంఘాన్ని ఏర్పరచి, అధికారాన్ని వారికి తరలించటం మంచిదని సిఫార్సు చేశారు.

ప్రశస్తి

దండున పేరుగొన్న సర
చారులు, విక్రమ రాజకీయ మార్తాండులు, సాహితీ ప్రియులు
చారులు, దుర్భట కార్యసాధ నోద్దండులు, తత్త్వవేత్తలు, స
దా విరుదంబులన దిక్కీర్తితో
నిండిన వారు మాతిపుర
సేని కులీనులు తెల్గుధాతిలో
కదనరంగంబున కత్తులు దూసిన
వీరవర్యులు ప్రభవించినారు
పాశ్చాత్యదేశాల ప్రస్తుతులందిన
మేధావులలరి జ్యోంచినారు
బహ్మాండ గడికళాక్షమునందు
జేర్గొన్న
పూత చరితులు పుట్టినారు
భూలోక విఖ్యాతిబొందిన ఘనులైన
విశ్వదాతలు యుద్భవించినారు
విరుదులందిన నటకులు వెలసినారు
పూజలందిన పండితుల్ పూచినారు
రసములొలికించు గాయకుల్
మసలినారు
పన్నెగొనిన తిపురనేని వంశమందు,
భరమగు పూర్వభావముల
పద్ధతిమార్చి పురాణ మూర్ఖ వైఖరి సడలించి, నూతన వి
జ్ఞాన పరంపర ఉమ్మరేపి, య
బ్బురమగు కొత్త చట్టముల
బోరుచు వానిన రామసామి పౌ
దరి కవిరాజు కీ కులము
ధన్యతమిచ్చె నఖండభక్తితో,
కులభేదకత్వాల గొడవలు తప్పని
దేశావ తిరిగి బోధించినాడు
పెండ్లిండ్ల నెవరైన పెద్దలు శేయ వా
కేమముండదని శాసించినాడు
ప్రతిపక్షులై మిట్టపడ్డ పోటీగాండ్ర
కెదిరించి గుండె జీల్చించినాడు
సర్వసమర్థులు జంటెంబు లెవరైన
ధరియింపదగునని గరవినాడు
ప్రథిత విశేషలింగము పంతులయ్య
పెరట బూచిన రఘుపతి చరితశాంత
తిసిపోని శారదంబును దెవలించి,
వానిగాంచె రామస్వామి పండితుండు
మననీయంబగు కీర్తులంగొనిన రా
మస్వామి గర్భాన, దా
పిన నాజూకుల ముద్దయోయనగ గో
పీచందు జన్మించి, త
త్త్వ నిధాముండునునై
చమత్కృతుండునై
కళ్కొందు భావాలతో
నినిమారంగము జ్యోతిగా తనరి రా
జిల్లెన్ వసంతంబుగా,
మంచారమకరందమాధుర్యము ప్రబంధు
నినలైన విషయాల నేకరించి
నాజూకు దనముల మోజుల వర్ణించు
లలిత శబ్దంబుల మొలకలేరి
పారమార్థిక దివ్యభాగ్యాల వెలిగించు
తత్త్వశాస్త్రంబు గ్రోందలకులేరి
అశాళవాణిలో దూకుచు బాగను
విద్యుత్ప్రభా సూత్రవిధ మెరిగి
వ్యంగ్యవాచ్యార్థ శ్లేషగుంభనములేని
మధురతరమైన శైలిని మాటుపెట్టి
గోపి వానిన భ్యాసకుంకుమ గుబుర్చు
మాంధ్రి నలరించె భువనంబు లంజలింప.
దానకళా విభానీతులు,
ధైర్యసముద్రులు, నీతిశాస్త్ర స
న్మానిత పండితోత్తములు.
న్యాయసభాంతర సీమలందు నెం
తేని చరించు శ్రీ తిపుర
నేని కులంబున సుబ్బరావు ప్ర
జ్ఞానిధి జన్మమొందెను ప
శాంతుడు వీరయ గర్భగోళమున్.
అతిశయపారిజాతము, స
జ్ఞానతులందిన రామసామి సూ
క్తాశమ సీమలందున వి
హార మొనర్చుచు సుబ్బరాయు డెం
తేశమ జేసి కావ్యముల
దివ్యముగా బఠియించి తీవియై
విశుద్ధ పాండితీబల వి
శేషము గాంచెను కీర్తిశాలుడై.
గోపీచందు రామస్వామి గొప్పదయను
అంధ్రసాహిత్యమందున, నవతీత
రచనయందు సమర్థత ప్రచుర పరచి
పరిమళించెను కొత్తాని విపులవోలె
నవనవ భావాల నట్టును కెరలించి
కొంచేనె తీపుల గొలిచిపోసి
గొంగొత్త శబ్దాల గుబురుల విడదీసి
భావాళ్యరుచుల గొందలకులేరి
దేశీయ చరితల రోసాల ఒడిగట్టి
యసమాన ధైర్యంబు సమ్మగుద్ధి
జాతీయ కేవనపు గోశాల విప్పించి
మేలైన సరుకుల జాలె గూర్చి
గిడుగురామమూర్తి పిడుగువట్టంబుల
మేరమీరకుండ మృదులయైన
శైలి వాని దేశ కళ్యాణములబొంది
శోభగాంచినాడు సుబ్బరావు.
గడిరభాషాల గదలించి కవిరాజ
జీవితగాథ రచించినాడు
అమృత బుధిలించి
యాంధ్రాభ్యుదయమును
ప్రేమ పూనాన జీవించినాడు
పట్టూరి వర్సకవీంద్రుని కవితా చ
రితము తీర్చి పూరించి నాడు
కురువింద మణులనుగూర్చి గోపీచందు
వ్రజాల చరితను వానినాడు
అక్షరాకారమందున నారి పోని
తెలుగుదనము ఇదర్శించి
విలువగలుగు
వ్యాసముల నెన్నో వాని
వ్యాప్తంబు జేసి
లుగు భారతి ఋణము తీర్చినాడుకో.

మోడరన్ థియేటర్స్ వారి "మొరగాళ్ళకు మొరగాడు" చిత్రంలో ఒకదృశ్యం.

వచ్చేప్రణాళికలో ఇరవై లక్షల టన్నుల ఎరువు

స్వదేశంలో తయారయ్యే రసాయనిక ద్రవ్యాలతో ఉత్పత్తి

న్యూఢిల్లీ, జనవరి 9

మరుసటి ప్రణాళికాంతానికి, దేశం మొత్తంలో ఏటా 20లక్షల టన్నుల ఎరువును ఉత్పత్తి చేయటానికి ప్రభుత్వం సన్నాహాలు గావిస్తున్నది. ఇందుకుగాను, కొచ్చిన్, మద్రాసు, హల్దియా, కాన్పూరులలో ఎరువుల కర్మాగారాన్ని నెలకొల్పటానికి నిర్ణయం జరిగింది. సోవియట్ సహకారముతో బరూనీలో మరో కర్మాగారం నెలకొల్పబడుతుంది. ఉత్పాదనశక్తిని పెంచటానికిగాను, సింధ్రీ, యూర్కేలా ట్రాంబేల్లోని కర్మాగారాలు విస్తృతం చేయబడుతాయి. అదే సమయానికి గోరఖపూర్, రామ్‌రూప్, దుర్గాపూర్, తల్చేర్ కర్మాగారాలు ఉత్పత్తిని సాధించటానికి సిద్ధమవుతాయి. విశాఖపట్నం, కొత్తగూడెం, గోవా, టాన్సూరులో ప్రయివేటు యాజమాన్యంతో తలపెట్టిన కర్మాగారాలనుంచి 750,000 టన్నులు ఎరువు లభ్యమవుతుంది. ×--

ఉపాధ్యాయుల సెలవు నిబంధనల సడలింపు

హైదరాబాదు, జనవరి 9

స్టేట్ టీచర్సు యూనియన్, జాయింట్ స్టాఫ్ కౌన్సిలు మాచనల దృష్ట్యా ప్రైవేటు పనిమీద ఉపాధ్యాయులు సెలవుపెట్టే నిబంధనలను సడలించుటకు రాష్ట్రప్రభుత్వం అంగీకరించింది.

ఈవిషయాన్ని టీచర్సుయూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్యామసుందరరావు వెల్లడించారు.

ఇంతకు ముందునెల, రెండు పార్టు పెట్టే కలవులకు మధ్య నాలుగేండ్లు పని చేయాలన్న కాల పరిమితి స్వస్తి చెప్పబడింది. —....

క్రొత్తరకం టెలివిజన్ రిసీవర్లు

పెలానీ ఇన్‌స్టిట్యూటు కృషి

న్యూఢిల్లీ, జనవరి 9

(యు. పి. యస్) టెలివిజన్ సెట్లు సంఖ్యోత్పత్తిలో నేగాక, కొత్తరకం సమూహాలను తయారు చేయటంలో పెలానీలోని సెంట్రల్ ఎలక్ట్రానిక్సు ఇంజనీరింగు ఇన్‌స్టిట్యూటు వారు అమోఘమయిన ఫలితాల్నే సాధించారు కొత్తరకం టెలివిజన్ సెట్సులో ఆధునిక కెథోడోరేట్యూబుల వినియోగంద్వారా దృశ్యం స్పష్టంగా కన్పించే యేర్పాటు చేయబడింది.

ఇంతకుముందున్న పాతసెట్సులో ముందు భాగంలో అదనముగా అమర్చబడే గాజుఫలకంతో ఇకముందు నిమిత్తము ఉండదు. ---

శ్రీ వి.వి. రాజుకు ఆదిలాబాదులో పౌరసన్మానం

ఆదిలాబాదు, జనవరి 9

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ అధ్యక్షులు శ్రీ వి.వి. రాజుకు ఆదిలాబాదు మునిసిపల్ కౌన్సిల్ మంగళవారం పౌరసన్మానం జరిపింది.

మునిసిపల్ కౌన్సిలర్ మసూద అహమ్మద్ సన్మానపత్రాన్ని చదివారు, మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ శంకర్లాలు అగర్వాల్ అధ్యక్షత వహించారు.

చరితార్థత్వముగల్గి మంగళ యశ
స్సౌరభ్య సంధానమై
రమై భోగళా విలాసములతో
దేశోన్నత స్థాన మా
దురు కీర్తింగని, శాశ్వతత్వమున నా
యుర్దాయ భాగ్యాలతో
వరలన్ కావుక నీవిత్వ సభ సు
ఖ్యాయ విశ్వక్కుచీ!

-కవిశేఖర జి. జోసపు

మననాయకులు- 5

శ్రీ యస్. రామచంద్రరెడ్డి

దివాకరుని వెంకట సుబ్బారావు

240 విజయనగరకాలని హైదరాబాదు 28.

1919వ సంవత్సరం జనవరి 11తేదీ రాత్రి 9 గంటల 38 నిమిషములకు తేజోతత్వమందు వరంగల్ గ్రామమున జననం. తేజోతత్వ విశిష్టత ఇచట ప్రాధాన్యత వహించుట గమనించి అందలి ముఖ్యాంశములెరుగుప్రాధాన్యత యున్నందున తెలుపుచున్నాను. ఈ తత్వమందుజననమొందువారు పరాక్రమము, అధికమగుశక్తి సామర్థ్యము, బలముఉత్సాహము, పట్టుదల, ధైర్యము. ఉత్సాహ, విశ్వాసము, ఉద్రేకము, అధిక సుగుణసంపద, యోగ్యమగు ప్రవర్తన, మొదలగు స్వభావముల సహజముగా గలిగి యుందురు. ఈతత్వమునకు రవి, కుజ అధిపతులు, తేజోతత్వమందు జనన మొందుటేగాక అగ్నితత్వరాశియగు సింహము జనలగ్నమగుట, లగ్నాధిపతి యగురవి అగ్నితత్వ గహమైమిత్రక్షేత్రమగు అగ్నితత్వ రాశియందు ధనస్సు స్థితినొందినవారు. వాయుతత్వ గహమగు శనిలగ్నమందున్నాడు ఈశని ఉన్నతమగు ఆలోచన, సూక్ష్మబుద్ధి నిదానము, ఓర్పు, కష్టించి కృషిచేయుసామర్థ్యము నివ్వగలడు. పరమాత్మ స్వరూపుడగు రవి సహజ ఆత్మకారకుడు. అట్టి రవి ఈ జాతకమందు ఆత్మకారకుడై వాడు, చంద్ర, శుక్రులు రవి సమక్షత గతులగుట విశేషము, పూర్వపుణ్య ఫలములో ఈజాతకుడు లగ్నాధిపతియగు రవి ప్రాధాన్యత నొందుటయేగాక జనన మొందుట విశేషము, జనన కాల గ్రహ సంపత్తి-

	చంద్రుడు	కేతువు	గురు
కుజ శుక్ర	రాశి		లగ్నము శని
రవి బుధ	రాహువు		

గురు శుక్ర		శని బుధ	కేతువు
	నవాంశ		
			కుజ
రవి చంద్ర రాహువు		లగ్నము	

జనకకాల రవి మహర్దశాకేతువు 6 సంవత్సరముల 11 నెలల 8 రోజులు.

ఆత్మకారకుడగు రవి ఉత్తరాషాఢ పాదమందు స్వనక్షత్రగతుడు. చంద్రుడు కృత్తిక ప్రథమపాదమందు రవి నక్షత్రగతుడు, శుక్రుడు ఉత్తరాషాఢ చతుర్థ పాదమందు రవినక్షత్రగతుడు. ధనిష్ట ప్రథమపాదమందు ఉచ్చనొందిన కుజుడు స్వనక్షత్రగతుడై పష్ఠభావమందున్నాడు. బుధుడు మూలనక్షత్ర ద్వితీయపాదమందు, శని మఘానక్షత్ర ద్వితీయపాదమందుండి శేషుడు నక్షత్రగతుడయినారు. అరుదైన ద్వితీయపాదమందున్న పంచమ, అష్టమాధిపతియగు గురువు రాహువుతగతుడై లాభ భావమందుండి, స్థానాధిపతియగు బుధునితో పరస్పర సంబంధమొందినాడు. ఈ స్థానాధిపతియగు బుధుని నక్షత్రమగు జ్యేష్ఠయందు ప్రథమ పాదమున రాహువు స్థితినొంది, గురునకు షష్ఠమందున్నాడు. కేతువు చంద్రనీతియగు రోహిణి తృతీయ పాదమందు రాజ్యభావగతుడైనాడు. గురువు, రాహువు, రవి, కుజుడు, చంద్రుడు, కేతువు భావమధ్యమునకు అయిదు భాగల వ్యవధి యందుండుట, అందు గురు, రాహు కేతులు భావారోహగహములగుట విశేషము. రాశియందు అగ్నిగతుడైన శని, భావచక్రమందు వ్యయగతుడై వ్యయభావ సంధిని మూడు భాగంలందు అవరోహమందున్నాడు. ఇతరగ్రహములు భావచక్రమందు మూడు నొందలేదు.

అనుమతి పత్రంకోసం దరఖాస్తుచేయాలను కొంటున్నారు.

ఈవిధంగా ఆహార పదార్థాల నిల్వ అవస్థకత నేటి ప్రపంచ జనాభావృద్ధి వల్ల అధికమవుతున్నది. ఆహార కొరత గల దేశాలకు ఈ పద్ధతి మరింత అవసరము.

గమనించిన గురుదశయందు "వసుమతి పూర్ణ యోగత్వం" అనువరాశర మహర్షి వదనము ఈ జాతకునకు పూర్ణ ఫలముల నొసగుట విశదము.

7. త్రికంట యోగము-రవి, చంద్రులు మిత్ర క్షేత్రములగు లగ్న కోణములందు స్థితినొందుటేగాక, కుజ క్షేత్ర వర్తియగు చంద్రుని, కుజుడు తన అధిదృష్టిచేవీక్షించుట; గురు క్షేత్ర వర్తియగు రవిని, గురుడు వీక్షించుట విశేష లక్షణములు.

8. మహాయోగము-పంచమ పాపాధిపతులగు గురు బుధుల పరివర్తనచే ప్రాప్తించినది.

9. మంగళ యోగము-చంద్ర కేంద్రమందు కుజుని స్థితిచే ప్రాప్తించినది. ఇందు కుజుని ఉచ్చగాక ఈతని చంద్ర రాశ్య కేంద్ర స్థితి విశేష ఫల ప్రదము

10 హర్ష యోగము-షష్ఠాధిపతి శని వ్యయ భావగతు డైనందు చే ప్రాప్తించినది. ఈ శని స్థితి బలహీనుడగుటచేఈయోగమంతఫలప్రదముగాదు.

ఈ మహాయోగములకు సంబంధించిన మూల శ్లోకముల వివిధ ఋషి సాంప్రదాయములననుసరించి, వాని మూలకముగా ప్రాప్తింపనున్న సర్వ శుభాశుభ ఫలముల వివరములు వారే ఈ నెలలో ప్రచురింపబడుచున్న "మహాపురుషాధి యోగము"లను గ్రంథమందున్నందున ఇచట స్థల విస్తరణ భీతిచే వాయుటలేదు. (సశేషము)

భవనములో నగరం

ఫ్రాంక్‌ఫర్టు, జనవరి 9

పశ్చిమజర్మనీలో కల్లా మిక్కిలి ఎత్తయిన న్యూయార్క్ ఎంపైర్ భవనసంకంటే మూడు రెట్లు (8750 అడుగులు) యెత్తుగల భవనం నేడు పశ్చిమజర్మనీలో ఫ్రాంక్‌ఫర్టు సమీపములో నిర్మాణములో వుంది- మొత్తం 872 అంతస్తులు (కింద భూగర్భములో 16 అంతస్తులు) గల ఈభవనములో పాతిక వేల మంది నివసించటానికి అనువయిన 8 వేలగదులు ఉంటాయి- వర్కుషాపులు, ఆఫీసులు, ఫలహారశాలలు, నివాసగదులలో దేన్నయినా తరుణములో అందించగల డిపార్టుమెంటల్ స్టోర్సులు. పాఠశాలలు, వైద్యశాలలు, చర్చీలు, సినిమా నాటక మందిరాలు, టెలివిజన్, ఆ భవనం ఒకనగరానికివర్తాయ పదం అనిచెప్పవచ్చు- పైనున్న అంతస్తుల వారు మేఘాల పైనసే నివసిస్తుంటారు- క్రింద మంచుపడుతున్నా వానకురుస్తున్నా వారికి దినమంతా సూర్యుడు కనిపిస్తూనే ఉంటాడు- పశ్చిమజర్మనీ రాష్ట్ర కాప్టు గ్రేబిక్ రచించిన నమూనాలో నిర్మితమవుతున్న ఈభవనంపూర్తయ్యే సరికి 250 కోట్లరూపాయలు ఖర్చవుతుందని అంచనా. ---

కుష్ఠు వ్యాధి పెరుగుతున్నది

వైద్య నిపుణుని అభిప్రాయం

లండన్, జనవరి 9

ప్రపంచపు కుష్ఠువ్యాధి సమస్య పెరుగుతున్నది- కాని తగ్గడంలేదు- ఈ వ్యాధి వృద్ధిరెండుతున్న శాస్త్రీయ విజ్ఞానానికి పెద్దసవాల్ వంటిదని వైద్య నిపుణుడు డాక్టర్ స్టేన్లీ జి. జాన్ ఇక్కడ పేర్కొన్నారు.

ప్రపంచ జనాభా పెరుగుదల కుష్ఠువ్యాధి కలవారు. దీర్ఘకాలం జీవిస్తూ ఉండటం, జనాభా రద్దీ, ఆరోగ్య స్థాయి తక్కువగా ఉండటం, ప్రయాణాలు ఎక్కువవుతుండటం ఈ వ్యాధి ఉద్ధృతమవుతుండటానికి కారణాలు.

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒకవేళ మీరు విస్తరణము లో వెడుగా తిరిగినను, లేక వయస్సు దాటిన కారణంగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము నయముకాక విసుగు చెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతి గాంచిన డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) కాల విధములైన గుప్త రోగములను నయముచేసిన సెక్సువల్ స్పెషలిస్టు వారిని కలుసుకొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును యౌవనమును మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనతకు మందులవల్లనే కాక విద్యుచ్ఛక్తి యంత్రము లవలన కూడ కాంతియేయబడును. దీనివలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము

ఉ॥ 8 గం॥ 1 గం॥ సా॥ 4 గం॥ 9 గం.

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు, కోటి మేరీస్ రోడ్, మనోహర్ టాకీసు సమీపమున సికింద్రాబాద్.

లివర్ వ్యాధియా?
ఇందుకు తగిన చికిత్స
జమ్మిహాబి లివర్ కేర్

పిల్లల యొక్క లివర్ మరియు, స్ప్లీన్ వాపులకు సమర్థవంతమైన మందు.

జమ్మి వెంకటరమణయ్య & సన్స్, మద్రాస్-4.
బ్రాంచీలు: బెంగుళూరు-2; కుంభకోణం;
తిరుచిరాపల్లి 2; హైదరాబాద్-20

coal—cloth
పండుగకు పసందైన విందు

సంక్రాంతి పండుగకు ప్రత్యేకం కాలికట్ ప్రత్యేక రకాలు, కాలికోస్ రకాలు డెస్ మెటీరియల్, షోవకులు సూటింగ్స్, లాంగ్ క్లాత్స్, టవల్స్, బ్లాంకెట్స్ మొదలగునవి వచ్చినవి.

4-1-651, అబిడ్స్ రోడ్, హైదరాబాద్: ఫోన్ నెం. 46852

మీరు ముఖ్య సేవలలో

ఫ్యాక్టరీలలోను, గనులలోను పెద్ద పెద్ద రేవులలోను, హోటలలోను పనివారలను నియమించే యజమానులయితే మరియు 81 డిసెంబర్ 1966లో ముగిసే మీ నాలు నెలల బిల్లు రూ. 1500కు మించితే, ది పర్సనల్ ఇంజరీస్ (కాంపెన్ సేషన్ ఇన్స్యూరెన్స్) చట్టం, 1963 మీద పర్తిస్తుంది.

'ది పర్సనల్ ఇంజరీస్ (కాంపెన్ సేషన్ ఇన్స్యూరెన్స్) పథకం, 1966 క్రింద, శత్రువుల చర్యలవలన కాని, లేక శత్రువులను ఎదుర్కొనుటకు తీసుకొనే చర్యలవలన కాని మీ పనివారలకు దెబ్బలు తగిలితే ఇటికి పరిహారంగా కొంత సొమ్మును ఇచ్చేందుకు మీరు ఒక పాలిసీని తీసికోవాలి.

ఈ పథకానికి 'ది లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' ప్రభుత్వపు పరామర్శ, మీరు ఇన్స్యూర్ చేయదానికి మీకు దగ్గరలోఉన్న ఎల్. ఐ. సి. ఆఫీసుకు 10వ జనవరి, 9వ ఫిబ్రవరి 1966 మధ్యన దరఖాస్తు అను పెట్టాలి. 81 డిసెంబరు, 1965లో ముగిసే నాలు నెలల బిల్లులోని మొత్తమునకు 100 రూ. లకు 25 నయా పైసల చొప్పున 81 మార్చి 1966 నాటితో ముగిసే నాలు నెలలకు ప్రీయమ్‌ను ముందుగానే ప్రభుత్వ ఖజానా/ రిజర్వు బ్యాంకు/ స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోకట్టి దరఖాస్తు పత్రముతో కలానుమ ఇతపరచవలెను.

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యొక్క కార్యాలయాలన్నిటిలోను దరఖాస్తు పత్రాలు లభిస్తాయి.

లేబర్ మరియు ఎంప్లాయ్‌మెంటు మంత్రిత్వ శాఖ,

భారత ప్రభుత్వము.

DA-65/541

ఆహ్వానము

శ్రీ రామమూర్తి, మద్రాసు, వారి స్నేహితులు మరియు పి. టి. రెడ్డిగారు కలంకారి టెక్నిక్‌ను వెజిటబుల్ రంగులలో గుడ్డమీద శ్రీ రోజాచే చిత్రించబడిన చిత్రపటముల ప్రదర్శనమును (శ్రీ రామమూర్తి, మద్రాసు కళాకారి) కళాభవన్, సైఫాబాద్, హైదరాబాద్‌లో దర్శించవలసినదిగా కోరుచున్నాము. ఈ ప్రదర్శనము శ్రీ వి. వి. వరసింహారావు, న్యాయశాస్త్రమంత్రితో 10-1-1966 (సోమవారము) సా॥ 6-00 గంటలకు ప్రారంభోత్సవము జరుపబడును. ఈ ప్రదర్శనము 10-1-66 నుండి 16-1-66 వరకు ప్రతిరోజు సా॥ 4-00 గం॥ నుండి 8-00 గం॥ వరకు ఉండును. (కూచి)

ప్రాచీన ఇందుపురము

(గత ఆదివారం సంచిక తరువాయి)

కాయితే ఒక్కొక్క రూపాయ చొప్పున పన్ను చెల్లించుటకు అయనను సమ్మతింపచేసితిమి. తర్వాత పసంతపూర్ చేరితిమి. అక్కడ ఒక మందిరమును చూచి ఇందల్వాయి చేరుకొంటిమి. అచ్చట చక్కని కొండ దాని నానుకొన్న అడవి మాకగుపడెను.

తర్వాత మేము సీతానగరము చేరుకొంటిమి. సీతానగరమును గురించిన ఈ క్రింది విషయము గమనించదగినది. ఇక్కడ "పగోడా" ఆకారముతో ఒక మందిరము గలదు-ఈ మందిరము దీర్ఘ చతురస్రాకారమున నున్నది- దీని నలువదిదు అడుగుల పొడవు, 28 అడుగుల వెడల్పు ముప్పది అడుగుల ఎత్తు గలదు. ఇందులో భాగము "ఎల్లోర" మందిరమును లోలియు వ్రాదీని రాజపుత్రుడు నిర్మించెనని చెప్పుదురు-ఇతడు గొప్ప ధనవంతుడట-ఈమందిరము దాని సమీపమున నున్న గ్రామమునకు సీత పరాముగను వాని భార్య పేరు పెట్టబడినది-ఈ కారణమున ఇది సీతానగరముగా పిలువబడినది-ఇది దిచ్‌పల్లికి 8 మైళ్ళ దూరమున నున్నది.

ఆర్మూరు

ప్రస్తుతమిది తాలూకా నగరముగా నున్నది-దీని పేరును గురించి ఈ క్రింది వంగతి ప్రచారమునందున్నది-ఇచ్చట గ్రామము నానుకొని గుట్టగలదు-అచ్చట నవసిద్ధుడుండునని అక్కడివారి విశ్వాసము-నీరి పేరనే దీనిపేరు ఏర్పడినదని తలంతురు-ఆరు + మూడు ఆను అంటె పే రే ఆరు మూడు లేదా ఆర్మూరుగా మారినది-6 + 3 = 9 ఈ తొమ్మిది అంటే నవసిద్ధులకు చెందినదే-దీనికి సమీపమునే మరొక గ్రామము గలదు-దీని పేరును అర్మూరే-అయితే ఈ రెంటి భేదమును గుర్తించుటకుగాను దీనికి కొండ ఆర్మూరని పిలిచిరి-ఈ కొండ ఆర్మూరే క్రమముగా "కొండార్మూరు" అని వ్యవహారములోనికి వచ్చినది-

ఇచ్చట శంకర్ రావు నాయకు అను ఒక వ్యక్తుడుండెను-అతడు నిర్మలను పాలించిన ధంపాశాలమునందు ధంసాకు జోశాధికారిగా పని చేసెనట! తర్వాత అతని కుమారుడగు రాజాశంకర్ నాయకుడే తన తండ్రి పదవిని నిర్వహించెను-ఐతే ఇతడు తన విధులను నిర్మలను డిగాక ఆర్మూరు నుండియే నిర్వహించెడివాడట! ఈ శంకర్ నాయకుడు ధైర్యసాహసములకు పేరు పొందినవాడని అతని కార్యములవల్ల తెలియును- 208లో ఇందూరు పరగణాల మహారాణి (శీర్నపల్లి) అనం తమ్మ విఠూరిని లేవదీసెను- ఈ విఠూరిని శంకర్ నాయకుడు అణచివేసెనట! అతడు అర్మూరు నుండి బయలుదేరి రామడుగు అను గ్రామమునందు గుడారమును నిర్మించుకొనెను-అప్పుడతని వెంట 6 వేల సైన్యముండెను-రామడుగు కోటను తురముట్టించెను. అక్కడి నుండి శీర్నపల్లికి బయలుదేరి నెల రోజులలో విజయమును సాధించి తిరిగి ఆర్మూరు చేరుకొనెనట! కాని; అనంతమ్మను మాత్రము రహస్య ప్రాంతములందుండుటచే బంధించలేకపోయెనట! ఈకాలమునందే ఇందూరు రఘునాథ దేవాలయమందు ప్రతిష్ఠించ చేయదలచిన మూర్తులు శీర్నపల్లి చేర్చబడినవట! ఈ విధముగా శంకరనాయకుని ప్రాభవము వలన ఆర్మూరుకు గొప్పతనము వచ్చినది-

ఈనాడు నిజామాబాదు జిల్లాగా పేరుపొందిన మండలము పూర్వము కాలకొండ, ఇందూరు పరగణాగా గుర్తింపుగా నుండెను-ఈజిల్లా పశ్చిమ భాగము బోధన్ రాజు మూడవ ఇంద్రవల్లభుని యాధీనమునందుండెను- ఈ మూడింటి ఐతిహ్యమును గురించి పైన వివరించబడినది- ఇందూరు పరగణాల ముఖ్యస్థానము శీర్నపల్లి-ప్రస్తుతం భీమనగల్లుగా ప్రచారమందున్న ప్రాంతం ఇందూరు పరగణాలకు చెందినది.

నిజామ్‌నవాబు క్రీ. శ. 1047లో ఇందూరు పరగణాలను రఘుపతి చెన్నారెడ్డిగారికి కౌలు పద్ధతిగా కొసంగెను. మరొక 29 గ్రామాలను ఇనాములుగా కూడ అతనికి కొసంగెను. తర్వాత ఈ పరగణాలపై సంపూర్ణాధికారము శీలం రాజన్న (తండ్రి శీలంలింగారెడ్డి)కు శాశ్వతముగా కొసంగబడినది,

ఈ శీలం వారి వంశమునందు జానకీబాయి సమర్థవంతమైన పరిపాలకురాలుగా పేరుపొందినది. ఈమె వివాహం 1221 లో శీలం ప్రతాపరెడ్డి గారితో (రఘుపతిరెడ్డి కుమారుడు) జరిగెను. ప్రతాపరెడ్డిగారి మృత్యువుతర్వాత జానకీబాయియే పరిపాలించెను. ఈమె ప్రత్యేకముగా వ్యావసాయిక నిర్మాణములందు శ్రద్ధ వహించెడిదట! దేశహితైక కార్యములందు ఆమె ఎప్పుడును ముందంజ వేసెడిదట!

విధముగా కాలకొండ, శీర్నపల్లి, గోధన్ గ్రామములు చారిత్రికాంశములతో రాజకీయ చైతన్యములకు చిహ్నములై నిల్చినవి. ఇక జిల్లాలో ఇతర రాంశముల గురించి చర్చించుట అవసరము. వాటిలో ధార్మిక ప్రవృత్తి ముఖ్యముగా గుర్తించదగినది.

మందిరములు లేదా దేవస్థానములు

ఈజిల్లాలోని పాచీన మందిరములు దేవస్థానములు చాలా గలవు ఈనాడు బింగల్ అను పేరు పిలువబడు వేముగల్లు చాలా ప్రముఖమైనది.

వేముగలు

దీనికి ఒక స్థల పురాణముగూడ గలదు. దానిపేరు నింబాచలమాహాత్మ్యము. ఇది సంస్కృత భాషలో గలదు. దానినుండి వేముగల్లు నంగతి ఈ క్రింది విధముగా గలదు.

సంస్కృతములో దీనిని నింబాచలము అని అందురు. నింబ అనగా వేము, అచలమనగా గుట్ట ఇక్కడ పూర్వము వేప చెట్లు అధికముగా నుండినందున ఈపేరు పెట్టబడి యుండును. అదియే క్రమముగా తెలుగులో "వేముగల్లు" అయి ఉర్దూ భాషలో బీమ్‌గల్‌గా ప్రచారమునకు వచ్చినది.

కాంభోజ దేశమునుండి ధర్మపాలుడను రాజు అక్కడి కేతెంచెను. అక్కడ అతనికి "నృసింహుడు" స్వప్నమునం దగుపడెను. తత్ఫలితమే నింబాచలమందు దేవతా ప్రతిష్ఠాపనము ఈ నింబాచలమునకు పంచక్రోశాంతర్గతమున పంచతీర్థములుగలవు. 1. విరజానది, 2. చండికాకుండము, 3. చింతామణి సరోవరము. 4. భీష్మకూపము, 5 నందీ తటాకము, ఈ ఐదు క్రమముగా పెద్ద వేముగల్లు నది, ఎల్లమకుండము, చెన్న చెరువు, భీష్మ నీ బావి, నందికుంట యని ఈనాడు పిలువబడుచున్నవి.

నింబాచలమందు మూలమూర్తులు, దగ్గర గ్రామము నందు త్సవ మూర్తులును గలవు. ప్రతి సంవత్సరం కార్తీక మాసమున కొండపైన, వైశాఖ మాసమునందు గ్రామమున ఉత్సవములు మహావైభవంగా జరుగును. కార్తీక పౌర్ణమినాడు కొండపైన రథోత్సవమును తిలకించుటకు వేలాది భక్తులు వత్తురు.

ఈదేవుని అర్చకులను నంబులందురు. ప్రస్తుతమందున్న అర్చకులు 21వ తరంవారు అ దీ ఈ దేవతార్చన ఇప్పటికి సుమారు 500 సంవత్సరములకు పూర్వంనుండి జరుగుచున్నది. ఈవిధంగా ఈ దేవస్థానం ఈజిల్లాలోని ప్రాచీన దేవస్థానములలో నొకటియని చెప్పవచ్చును.

పారంగపుర హనుమత్ దేవాలయము

ఛత్రపతిశివాజి గురవగు సమర్థ రామదాసు విద్యాభ్యాసం మిత్రంగా తన జన్మస్థలంనుండి దూరంగా నుండెను. విద్య పూర్తియైన పిమ్మట దాసు అమ్మగారు కుమారుని పిలువనంపెను. సమర్థ రామదాసు ఇంటికి వెళ్లుమా ప్రస్తుతం పారంగపురమను చోట ఆగెను. ఆ సంవత్సరమున వర్షములు లేక పంటలు పాడగుచుండెను. ప్రజలు నీటి కెద్దడి పడుచుండిరి. శీర్నపల్లి సంస్థానంవారు పారంగపురమున వర్షం కొరకు బ్రాహ్మణులచేత ఉపవాసములు చేయించుచుండిరట! అయినను, వర్షం కురియలేదు బ్రాహ్మణులకది పరీక్షా సమయగా నుండెను అప్పుడు అక్కడి కేతెంచిన సమర్థ రామదాసుగారు అక్కడ ఒక పెద్ద శిలపై హనుమద్విగ్రహంను వేసి తానును బ్రాహ్మణులును దగ్గర నేగల చెరువునకు స్నానాది కార్యములై బయల్దేరిరి, రామదాసు హనుమదుపాసనలో లీనమయ్యెను. ఆశ్చర్య మేమనగా విగ్రహం గల శిల పెద్దధ్వనితో రెండుగా చీలిపోయెను. ఆ శిల ముందు భాగమున హనుమద్విగ్రహం సురక్షితంగా నుండెను, రెండవ భాగం ప్రక్క కోరగిలబడెను. వెంటనే చూచుచుండగా ఆకాశం మేఘావృతమయ్యెను. ఉరుముల మెరుపులతో వర్షం ప్రారంభమయ్యెను. కుంభవృష్టిగా ప్రకృతియంతయు నవనవలాడెను. ఈ విధంగా సమర్థ రామదాసు కృపా విశేషమున పారంగపురం పవిత్ర క్షేత్రంగా మారి ఈ ప్రాంతంనందు ప్రజలకు అభీష్ట సాధకంగా వెలసినది. ఇది సుమారు 300 సంవత్సరంల కాలంనకు పూర్వం వెలసిన మందిరం.

పెద్ద రామ మందిరము

పారంగపురమున జరిగిన సంఘటన చేత ప్రభావితులై శీర్నపల్లి సంస్థానంవారు రామదాసుగారిని సగౌరవంగా పిలుపించుకొనిరి- రాను మందిర నిర్మాణం కాగానే మందిరమందు రామ విగ్రహంల ప్రతిష్ఠాపన గావించి తన కుత్తరాధికారిగా ఉద్ధవ స్వామిని ఇక్కడ నియమించెను-అప్పటి నుండి ఇప్పటికి ఈమందిరం పూజా పురస్కారముల లోటతో వెలుగొందుచున్నది.

ప్రస్తుతమహంతు శ్రీ కళ్యాణానంద మహారాజుగారు- వీరు మందిరంను దాని సంపత్తును ప్రజాహిత కార్యములకై ఉపయోగించుచు ధార్మిక వాతావరణంను సజీవ మొనరించుచున్నారు-

ఇచ్చట రామ నవరాత్రోత్సవములు ప్రతివంవత్సరం మహా వైభవంగా జరుగును. అట్లే సారంగపురంన కూడ శ్రావణ మాసంనందు మరియు హనుమజ్జయంతి నందర్భమున ఉత్సవం జరుగును-

సత్కారార్య మందిరము

ఇది యును ఇక్కడి పూర్వ మందిరంలో నొకటి-ఇక్కడ కూడ ప్రతి సంవత్సరం "దత్త జయంతి" జరుగును.

ఇవిగాక చక్రం గుడి (బాలాజీ మందిరం). శంకనిగుడి, నందిగుట్ట, జండాజాతర (వేంకటేశుని) కంఠేశ్వర మందిరం మొదలగునవి కూడ వాటివాటి ప్రాముఖ్యం గలిగి ప్రజల గౌరవాదరాలకు పాత్రం లైనవి-

ప్రాచీన విద్యాలయములు సంస్థలు

శ్రీ రాజేశ్వర్ రావు గారి చేత స్థాపించబడిన వ్యాయామ శాల. శ్రీ శాలీనరావు గారిచేత స్థాపించబడిన సేవాసమితి అవాడు చక్కగా పనిచేసిన సంస్థలు, సంస్కృత పాఠశాల, సరస్వతి విద్యాలయం, మర్వాడీ విద్యాలయం మొదలగునవి నాడు వెలసినవి. సరస్వతీ విద్యాలయం తప్ప మిగతావి నేటికిని చక్కగా పనిచేయుచున్నవి- ఇవిగాక ఆంధ్ర సారస్వత పరిషత్తు భారతీయ విజ్ఞాన సమితివంటి సంస్థలు ఇటీవలే ప్రజలలో సాహిత్య సాంస్కృతిక పిపాసను గలిగించినవి-

ప్రతాపరుద్రీ గ్రంథాలయం, కిసాన్ గ్రంథాలయంవంటి గ్రంథాలయంలు నాడు చక్కగా పనిలనినవి-

ఈనాడు ఇందూరు నిజామాబాదుగా ఆంధ్రప్రదేశంనందలి సంపన్న నుండలంలో నొకటిగా పేరు పొందినది- నేటి దాని ఆర్థిక, విద్యా విషయక ఉన్నతిని అందరును చక్కగా ఎరుంగుదురు-

చెకోస్లావాకియా యువజనుల అభిరుచు..

ఆధునిక పారిశ్రామిక సమాజ ప్రభావం మూలంగా పిల్లలకు 15 వ ఏటనే యౌవనం వస్తుందని చాలమంది సాంఘిక శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. అంటే, అరివరకటి కంటే రెండేళ్ళు ముందుగానే మానసికంగానూ, శైరీరికంగానూ పక్వదశకు వస్తున్నారన్నమాట. సాంఘికంగా మాత్రంవారు 80 వత్సర వయసువరకూ పూర్తిగా పక్వదశకు రాలేరు.

గతంలో వైద్యశాస్త్రంలో పట్టభద్రుడయేసరికి 24 వత్సర వయస్సు వచ్చేది. తర్వాత స్వంతంగా ప్రాక్టీసు పెట్టుకోదానికి మూడేళ్ళ అనుభవం సంపాదించవలసి వుండేది. ఈనాడు అతడు పట్టభద్రుడయాక కనీసం అయిదారేళ్ళ అనుభవం అవసరమవుతూంది.

ఇతర శాఖలలో కూడా యింతే. ఉపాధ్యాయ శిక్షణలో పట్టభద్రుడయినవారికి, సమర్థుడైన ఉపాధ్యాయుడు కావడానికి, సమాజంనుండి కాను పేర్కుకున్నది. తిరిగి సమాజానికి తోడించడానికి పోస్టు గ్రాడ్యుయేటు విద్య అభ్యసించి, కనీసం రెండేళ్ళపాటు అనుభవం సంపాదించాలి.

నవయువకులకు సంబేహాలు ఎక్కువనీ, రాజకీయ జీవితంలో వారికి శ్రద్ధాసక్తులులేవనీ, వారు తమ జీవితపథంలోకి తప్పించుకుపోవాలని ప్రయత్నిస్తూ వుంటారనీ పెద్దలను గూర్చి వారికి కొన్ని పరిమిత అభిప్రాయాలుంటాయనీ పాశ్చాత్య సాంఘిక విజ్ఞాన శాస్త్రవేత్తలంటారు. జీవితధర్మం లేకపోవడంతరచు దౌర్జన్య ప్రవర్తనకు దారితీస్తుంది.

ఈనాడు చెకోస్లావాకియాలో, విభిన్న సాంఘిక, ఆర్థిక కారణాల మూలంగా పరిస్థితి యింకొకవిధంగా వుంది. విద్యాంతం, ఆచరణల పరిస్థితి మూలంగా నవయువకులు కొంతకువర విక్షిప్తమైన రాజకీయ అభిప్రాయాలు లేకపోవడం కనిపిస్తుంది. సామ్యవాదాన్ని అంతా మామూలు విషయంగా ఆమోదించినప్పటికీ, యువకులు శ్రద్ధాసక్తుల గూర్చి సర్వేచేయగా (ఉదాహరణకు బహో ప్రాంతంలో) వారుతో పాటు పాఠశాల ప్రయోజకరమైన కృషిలో వారికి శ్రద్ధ తగ్గుతున్నట్లు కనిపించింది. పెద్దలకి పాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థులలో దాదాపు 70 శాతం మంది అటువంటి కృషిలో శ్రద్ధచూపుతూన్నారు. విశ్వవిద్యాలయాలలోనూ, కాలేజీలలోనూ 28 శాతం మంది మాత్రమే అలాంటి పనిలో శ్రద్ధవహిస్తున్నారు. యువజనులకు యీ దేశంలో ఇరివరకటికంటే మంచి భవిష్యత్తు వుండడమే యిందుకు కారణమని నా అభిప్రాయం. అంటే వారు పట్టభద్రులు కాగానే తమకు మంచి ఉద్యోగాలు అదాయం వుంటాయని వారికి తెలుసు.

మేము యువకుల విశ్రాంతికాలాన్ని దృష్టిలో పెట్టుకుని వారి మనస్తత్వాన్ని గురించి పరిశీలించాము.

యువకులకు కార్యక్రమాలు లేకుండా తన యిష్టమెచ్చినట్లు లంగడివేసమయాన్ని విరామ కాలమని చెప్పవ

(4వ పేజీ చూడుడు)

శివ వారం

మరియు ప్రదర్శించబడుతున్నది
ఎ. ఎల్. ఎస్. ప్రొడక్షన్
వీరకంకణం
(ఒక రీల్)
తా: నాగేశ్వరరావు రంగారావు, అగ్గయ్య, నాగయ్య, గుమ్మడి, రేలంగి, సావిత్రి, అంజలి, కృష్ణకుమారి, గిరిజ.
దర్శకత్వం:
పి. పుల్లయ్య
రాజేశ్వర్- పికెట్ రోడ్
ఆటలు: 8-00, 6-30, 9-30

34వ సంయుక్త వారం



నేడే చూడండి
బి.ఆర్.పిక్చర్స్
వక్రం
సాధనాసునిల్‌దత్
రాజకుమార్
బసంత్
ఆటలు: 3-00, 6-00, 9-45.
సాదియా లిబర్టీ విజయ
కారంగాబాద్ బాంబేడ్ హన్మకొండ
-మువీస్ (ప్రైవేట్ లిమిటెడ్) రిలీజ్

నేటినుండి 18 నేటి గురువారం వరకు
ప్రతిరోజు ఉ॥ 10-30 కు
ప్రత్యేక ఆటలు:
కలియుగ భీముడు
తా: దారాసింగ్, ముంతాజ్.
కమల్- దాదర్ ఘాట్, హైదరాబాద్

నేడే చూడండి.
దీపక్- హైదరాబాద్
ఆటలు: 3-45, 6-00, 9-00

ఆడబతుకు
తా: ఎన్. టి. రామారావు, దేవిక, రంగారావు, కాంతారావు, గీతాంజలి.

నేటి రాత్రి
జోసెఫ్ ఇ. లెవిన్ సమర్పించు:
"అటిలా ది హన్"
"ATTILA THE HUN"
(టెక్నికలర్)

తా: అందాలరాణి సోఫియాలారెన్, అంతోనీక్విన్.
ప్యాలెస్- హైదరాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30
అదనాకర్షణలు:
(1) ఆటోగ్రాఫ్ అన్ అప్ (కలర్)
(2) రైధ మెటిక్ (కలర్)
(3) కార్టూన్ (కలర్)
(4) గోల్డు
-హాప్పు పిక్చర్స్ రిలీజ్

శివ వారం

మరియు ప్రదర్శించబడుతున్నది
ఎ. ఎల్. ఎస్. ప్రొడక్షన్
వీరకంకణం
(ఒక రీల్)
తా: నాగేశ్వరరావు రంగారావు, అగ్గయ్య, నాగయ్య, గుమ్మడి, రేలంగి, సావిత్రి, అంజలి, కృష్ణకుమారి, గిరిజ.
దర్శకత్వం:
పి. పుల్లయ్య
రాజేశ్వర్- పికెట్ రోడ్
ఆటలు: 8-00, 6-30, 9-30

8వ సంయుక్త వారం
సాంఘిక్య పరిపోషణలో నిమగ్నులైన భారత సైనికుల గాథా చిత్రం
చేతన్ ఆనంద్ వారి
హకీకత్
(రాష్ట్రపతి పతకాన్ని పొందిన ప్రముఖ హిందీ చిత్రం)

HAQEEQAT
తా: బల్‌రాజ్ సహాని, ధర్మేంద్ర, జయంత్, విజయ్‌ఆనంద్, జాంద్ ఉస్మాని, నూతన నటి ప్రియ.
దర్శకత్వం: చేతన్ ఆనంద్ సంగీతం: మదన్ మోహన్
రాయల్ నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
రోజు 8ఆటలు: 2.45, 6.00, 9-30

10వ సంయుక్త వారం
అపమాన హత్యాసేంతో నిండిన గాథా చిత్రం
ఎన్. ఎన్. సిప్పీ వారి
గుమ్నామ్
(ఈస్టుమన్ కలర్)
(పెద్దలకు మాత్రమే)

తా: పద్మా మనోజ్, మెహమూద్, ప్రాణ్, ధుమల్, తరుణ్‌బోస్, మదన్‌పురి, హెలెన్.
దర్శకత్వం: రాజానవాతే సంగీతం: శంకర్ జైకిషన్
నౌరంగ్ ప్యారడైజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30
మరియు రీగల్- చారంగాబాద్
21-1-1966 నుండి:
ప్రకాశ్- గుల్బర్గా

పాఠకులకు గమనిక:
పూర్వపు ఉత్సవం ప్రకారం "గుమ్నామ్" 18-1-66 నుండి ప్యారడైజ్ నుండి మనోహర్‌కు మార్చబడుతున్నది.
పబ్లిసిటీ

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్, కార్యాలయం

టెండర్ నోటీసు

నెం: 4118/EW6-65-66 తేది: 7-1-1966

దిగువ నుదాహరించిన పనులకు, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాదు డివిజన్, డ్రయినేజ్ డివిజన్ మరియు సికింద్రాబాదు డివిజన్‌లలో రిజిష్టరయిన కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

తరువు సంఖ్య	పని పేరు	కంట్రాక్టు విలువ	కంట్రాక్టు పైకం	ధరావతు పైకం 1%	పూర్తి చేయవలసిన గడువు	టెండరు డాక్యుమెంట్ ఖరీదు	ఖరీదుతో టెండర్ డాక్యుమెంట్లు కొనుటకు దరఖాస్తు పంపవలసిన ఆఖరు తేది	టెండర్ డాక్యుమెంట్లు యిచ్చేతేది
1	2	3	4	5	6	7	8	9
1.	న్యూబోయ్‌గూడాలో 8" బ్రాంచి సీవర్ మరియు సర్వీస్ బ్రాంచి సీవర్ ఏర్పాటు.	K-2	రు. 42,000/-	రు. 1,050/-	8 నెలలు	రు. 10/-	12-1-1966	19-1-1966
2.	మచిలీబాలి ప్రాంతంలో ఇంటి నెం. 8-8-66 నుండి కల్వర్టు మరియు బ్రాస్ వాల్ నిర్మాణం వరకు 6" బ్రాంచి సీవర్ ఏర్పాటు.	,,	5,880/-	147/-	ఒక నెల	5/-	,,	,,
3.	పల్లగుట్టలో 'సి' టైప్ క్లాస్‌లో 6 సీట్ల పాయిఖానాల నిర్మాణం.	,,	5,700/-	142/-	ఒక నెల	5/-	,,	,,
4.	సికింద్రాబాద్ సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాదులో మెటల్ రోడ్లు వేయుట.	,,	4,259/-	107/-	ఒక నెల	5/-	,	,,

(1) హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్, అడిషనల్ కమీషనర్ తరపున అడిషనల్ సిటీ ఇంజనీర్‌చే 22-1-1966 సా॥ 8-00 గం॥ వరకు టెండర్లు స్వీకరించి అట్టి వాటిని అదేరోజు సాయంత్రం 4-0 గం॥ తెరువబడును.

(2) షెడ్యూల్లలో టెండర్ డాక్యుమెంట్లు యీ కార్యాలయంనుండి 19-1-1966 సా॥ 8-00 నుండి 5-00 గం. మధ్యన పైన పేర్కొన్న 7 వ కాలంలోని పైకం చెల్లించి పొందవచ్చును. అట్టి పైకమును హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ మున్సిపల్ ట్రెజరీలో పైన పేర్కొన్న 8 వ కాలంలోని తేదీన చెల్లించవలెను. ఏ పరిస్థితులలోను యీ పైకం వాపసు ఇవ్వబడదు.

(3) ధరావతు పైకం సికింద్రాబాద్ డివిజన్, మున్సిపల్ ట్రెజరీలో నగదు చెల్లించి అట్టి వివరమును టెండర్ డాక్యుమెంట్‌లో పేర్కొనవలెను.

(4) టెండరుముందు పంపించనియెడల ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్‌ను టెండర్ పెంట అతపరచవలెను.

(5) పని మధ్యాసు డిటెయిల్డు స్టాండర్డు స్పెసిఫికేషన్ల ప్రకారం నిర్వహించాలి.

(6) ఏ కారణం చూపక ఏ టెండరయిన లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ - సికింద్రాబాద్ - డివిజన్, అడిషనల్ కమీషనర్ లేక మంజూరీచేయు అధికారికి హక్కు గలదు.

అడిషనల్ సిటీ ఇంజనీర్,
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసులో కలతలు

శ్రీ కామరాజ్ నాడార్ కృషి వైఫల్యం

లక్నో, జనవరి 9 (యు.పి.ఎస్.)

కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ కామరాజ్ నాడార్ లక్నోలో కాబు లెట్టుంతో ఉత్తరప్రదేశ్‌లో రగులుతున్న ముఠాతగాదాలు పతాక స్థాయికి చేరుకున్నాయని చెప్పాలి. ఇంతకాలం పరోక్షంగా జరుగుతున్న పోరు. ఇప్పుడు ప్రత్యక్ష యుద్ధ కాండే అయింది. పాకిస్తాన్ దురాక్రమణ కారణముగా, కొంచెం నెలలుగా బూడిద గప్పిన నిప్పు, మళ్ళీ ప్రజ్వరిల్లింది. ఉత్తరప్రదేశ్ కాంగ్రెసులో ఏర్పడిన రెండు వర్గాలు ముఖాముఖి పోరుకు సిద్ధమయ్యాయి. శ్రీ కామరాజ్ పర్యటన అమోఘంకాని ఈ విధముగా పరిణమించింది. ఆయన రాకతో, ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్‌లో ఏర్పడిన అగాధం విచ్ఛిన్నమై పరిస్థితులు చక్కబడుతాయని, చిలిపోయిన కుటుంబం ఒక్కటౌతుందని నమ్మిన వారికి తీవ్రమైన అగాధంగమే కల్గింది.

అసలు శ్రీ కామరాజ్ ఉత్తర ప్రదేశ్ పర్యటనను నిలిపివేయవలసి వస్తే అది నుండి అంతంవరకూ అన్నీ కూనపాడలే కన్పిస్తున్నాయి. మొదట ఆయన పర్యటనకు అంగీకరించారు. కాని అతర్వాత, దేశములో ఏర్పడిన అసాధారణపరిస్థితుల దృష్ట్యా పలను వదలడంటూ నిరాకరించారు. ఆ మాట వినగానే ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులకి గుండెలు గుభేలుమన్నాయి. నిజము పరిస్థితులు పొడ మూసినప్పుడు, తమను అదుకునేవి, అదుకోవలసింది కాంగ్రెస్ ప్రెసిడెంట్ అధిష్ఠానవర్గంవారని వారికి నమ్మకము. వారే నిరాకరిస్తే ... కారణముగా ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ నిజలింగప్ప ఢిల్లీకి పరుగు పెట్టాడు. కాంగ్రెసు ప్రెసిడెంటును కలుసుకొని, ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు తరపున హామీనిస్తూ, అర్థించి, ప్రార్థించి, అతి ప్రయత్నమీద ఒప్పించగల్గాడు అయితే పర్యటనగాని, పర్యటన కార్యక్రమముగాని అఖిల భారత సంఘము వారిని సంప్రదించటంద్వారా ఏర్పరచింది మాత్రము కాదు.

సహజముగా, కాంగ్రెసు ప్రెసిడెంట్, ఏవ్యవహారాన్నైనా అఖిల భారత దృక్పథముతో పరిష్కరించటానికి పూనుకుంటాడని అందరూ భావిస్తారు అలాగే, ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసులో ఏర్పడిన చీలికల విషయములో కేంద్ర కార్యాలయము రెండు వర్గాల వారిని సంప్రదించి, కాంగ్రెసు ప్రెసిడెంట్ పర్యటన కార్యక్రమాన్ని రూపొందిస్తుందని తలంచారు. కాని అంతా అందుకు విరుద్ధముగానే జరిగింది. అఖిల భారత కాంగ్రెసు సంఘం పక్షపాతాన్నే ప్రదర్శించింది. ఎవరూ ఊహించని విధముగా జరిగి పోయింది; రెండు వర్గాల్ని అధిష్ఠాన సంఘము సమదృష్టితో చూడలేదు.

ఇక ఉత్తరప్రదేశ్ కాంగ్రెసులోని చీలికల్ని వారికి వారు, శ్రీ కామరాజ్ నాడార్ పర్యటనను పురస్కరించుకొని ఏర్పరచిన సభలలో ప్రదర్శించుకున్నారు. తమ ప్రాబల్యములో ఉన్న జిల్లాపరిషత్ వారు జరిపిన సమావేశానికి తప్ప మరేసభకుగాని సమావేశానికిగాని మంత్రివర్గ సభ్యులు హాజరు కాలేదు. ఈ విషయములో కాంగ్రెసు మంత్రివర్గ సభ్యుల్ని కాంగ్రెసు వారసులైన సభ్యులు సూటిగా విమర్శించారు. ప్రతిగా మంత్రివర్గ సభ్యులు, తమను నిర్లక్ష్యము చేశారని ఆరోపిస్తూ, పరస్పరం కార్యక్రమాన్ని గూర్చి ముఖ్యమంత్రికి గూడా సరిగా తెలియదని ప్రకటించారు.

ఈ విధంగా శ్రీ కామరాజ్ ఉత్తర ప్రదేశ్ పర్యటన విఫలమై ఒక క్లిష్ట సమస్యగా మారింది. అంతకుముందు జరుగుతున్న అంతర్నాటకం ఆయన రాకతో ఢిల్లీనుంచి లక్నోకు తరలింది. లక్నో రంగంపై ప్రత్యక్ష నాటక ప్రదర్శనే అయింది. అయితే చివరదయిన ప్రధానాంకం ఢిల్లీలోని అంతర్ మంతర్ రంగస్థలంపై ప్రదర్శించబడుతుందని భావించబడుతున్నది. ఈ అంతర్నాటకానికి సూత్రధారి శ్రీ కామరాజ నాడారేనని ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు నేతలు అని అంటున్నారు.

తన పర్యటన సందర్భంగా జరిగిన సభలకు, సమావేశాలకు, ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు మంత్రివర్గ సభ్యులు ఎందుకు గైరహాజరయ్యారో శ్రీ కామరాజ నాడార్ ప్రశ్నించలేదు, కనీసం తెలుసుకొంటానికి ప్రయత్నించనూ లేదు అసంతృప్తితో ముఖ ముఖ సంప్రదించటానికి గూడా ఆయన ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసులో కలతలు పొడసూపటానికి, అవి చిలికి చిలికి గాలివానగా మారటానికి కారణం అఖిలభారత కాంగ్రెసు అధిష్ఠాన సంఘమేనని చాలామంది వాదన.

అసలు రాజ్యసభకు కానవసరకు జరగనున్న దినపత్రిక ఎన్నికలదృష్ట్యా పార్లమెంటరీలోర్డు వ్యవహారాలు శ్రీ కామరాజ నాడార్ ఉత్తరప్రదేశ్ పర్యటనలో అంతర్గతమై ఉన్నాయనీ పలువురు భావిస్తున్నారు. కానీ, ఈ పర్యటన శ్రీ కామరాజ్‌కు తీవ్రమైన విభ్రాంతిని కల్గించింది. కాంగ్రెసు అధిష్ఠానవర్గం వారికి ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యక్రమాలపై వేదనే అయింది.

పై ఎలెక్షన్స్ విషయంలో, ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు, ముఖ్యమంత్రి పరస్పర సమాలోచనల్లో, పరిస్థితి అయోమయముతో అభ్యర్థులను ఎన్నుకొని, కేంద్రానికి సిఫార్సుచేయడం జరిగింది. ఆ జరిగిన ఇంతకుముందు వరకూ సాంప్రదాయంగా పరిగణించబడుతూ వచ్చింది. అయితే ప్రస్తుతం జరుగనున్నవి పై ఎలెక్షన్సుగానూ కాక ఇంగా మంత్రివర్గ సభ్యులు ఈ విషయంలో సాంప్రదాయాన్ని పాటించటానికి నిరాకరిస్తున్నారు.

గతంలో జరిగిన పార్టీ ఎన్నికల్లో, తగినన్ని ఓట్లు "పోల్" కాకపోవటం వలన ఉత్తరప్రదేశ్ పార్లమెంటరీ బోర్డును వెలకొల్పటం జరుగలేదు. కారణంగా పాత పార్లమెంటరీ బోర్డు సభ్యులే వ్యవహరిస్తూ వచ్చారు. పార్టీ ఎన్నికల్లో పాత పార్లమెంటరీ బోర్డు రద్దయిందని, పాతవారి ప్రమేయమే లేదని కాంగ్రెస్ వారన సభ్యులు వారిస్తున్నారు. కొత్త పార్లమెంటరీ బోర్డు నియామకం జరుగలేదు కాబట్టి, పాతవారే వ్యవహరించటం సముచితమని కొత్తవారిని ఎన్నుకునేంత వరకూ పాత పార్లమెంటరీ బోర్డు వ్యవహరిస్తున్నట్లు భావించటం సమంజసమని మంత్రివర్గ సభ్యుల వాదన, అంటే ఇద్దరిమధ్య పెద్ద సమస్యగా, ఇద్దరినీ వేరుచేసిన ఒక అగాధంగా పార్లమెంటరీ బోర్డు వ్యవహారం పాదుకు కూర్చుంది.

ఎన్నికలయి అభ్యర్థులపేర్లను పార్లమెంటరీబోర్డు కేంద్రానికి సూచిస్తుంది కేంద్రసంఘంవారి సిఫార్సుల్ని, విమర్శల్ని అన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి, చివరకు టిక్కెట్టు వారికిస్తారు. అంటే అధికారానికి పార్లమెంటరీబోర్డు ఒక కాళ్ళపువెచిలాటిది: అభ్యర్థులను కైవసం చేసుకున్నవారు అధికారంలోకిరావటం సహజం. ఈకారణముగా రెండువర్గాల వారూ ఎదురు నిలచి సవాళ్ళు చేసుకుంటున్నారు. అధికార కాంక్షయముతో కయ్యానికి కాలుదువ్వుకున్నారు. అధిష్ఠాన వర్గాన్ని లెక్కచెయ్యనే చెయ్యటంలేదు. అరోపణల్తో ప్రతి అరోపణల్తో పాత్ యుద్ధం కొనసాగుతున్నది.

ఉత్కృష్ట వాతావరణాన్ని విధ్వంసం చేసి, సమస్యల్ని పరిష్కరించటానికి రెండేరెండు మార్గాలున్నాయి. మొదటిది ఉత్తరప్రదేశ్ పార్లమెంటరీ బోర్డుకు ఎన్నికలు జరపటం, రెండవది మరే విధమైన అదనపాక్ నిర్ణయాలకు రావటం కాంగ్రెసుమంత్రివర్గసంఘం ఎన్నికలకు సిద్ధంగా వేచింది. కాని కాంగ్రెసు వారసభ్యులు అందరు ఇష్టపడటములేదు. అయితే ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు జనరల్ సెక్రటరీమాత్రం కొన్ని పరతుల్లో సవాలుకు ఎదురు నిలచి, ఎన్నికల్లో పాల్గొనడానికి ఇష్టపడుతున్నారు.

ఏమయినా అధిష్ఠానవర్గం జరగాటములో పడింది అదనపాక్ నిర్ణయానికి త్వరలో వస్తుందని భావిస్తున్నారు. ఏమయినా కాంగ్రెసు వర్గంలో పాలకవర్గానికి వ్యవస్థకు అధిష్ఠానవర్గానికి ప్రతేక్ కాంగ్రెసుకుమధ్య అగాధ మేర్పడిందన్నమాట సత్యం.

వ్యవసాయరిఫైనాన్సు కార్పొరేషన్ రుణాలు

పెద్ద యెత్తున రైతులకిస్తున్నట్లు రాష్ట్ర సహకారమంత్రి వివరణ

హైదరాబాదు, జనవరి 9

భూమి తనఖా బ్యాంకుల ద్వారా అఖిల భారత వ్యవసాయ రిఫైనాన్సు కార్పొరేషన్ పెద్ద యెత్తున వ్యవసాయదారులకు ఇస్తున్న విధానాన్ని రాష్ట్ర సహకారశాఖమంత్రి శ్రీ తోటరామస్వామి ప్రతిభా ప్రతిధ్వనిలో వివరించారు.

మిడ్-పెన్నారు ప్రాజెక్టు కింద 85 వేల ఎకరాల భూభాగములకు 60 లక్షల రూపాయల ఋణాన్ని ఈసంవత్సరమునకు చేసినట్లు, ఇంకా మరికొంత ఇవ్వటకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి చెప్పారు.

నాగార్జునసాగరు ప్రాజెక్టు కింద భూములకు రైతులు 8 కోట్ల రూపాయల ఋణాన్ని కార్పొరేషన్ ఇచ్చినట్లు కూడా శ్రీ రామస్వామి చెప్పారు ఈసంవత్సరం ఈ ప్రాజెక్టు కింద సాగులోనికివచ్చే 5.80 లక్షల ఎకరాల భూమిలో సగంమేరకయినా, వ్యవసాయ ఋణాలు అవసరమని, ప్రాజెక్టు అయ్యకట్టు ప్రాంతంలోని గురజాల, మిరియాలగూడెం తదితర తాలూకాలలోని భూమి తనఖా బ్యాంకులు, మార్కెటింగ్ ఋణపుమొత్తంలో సగభాగం చెల్లించాయని కూడా వివరించారు.

కృష్ణాజిల్లా గవర్నరుగా కాలూ కాలో నూరు బోరింగ్ బావులు త్రవ్వటకయ్యే 80 లక్షల రూపాయలనూ కార్పొరేషన్ మండిఅవ్వగా సంపాదించుటకు కృషి అవుతుంది.

వ్యవసాయ ఋణాలిస్తున్న కార్పొరేషన్ ఒకటి వున్నట్లు వ్యవసాయదారులలో అధికులకు తెలియదని మంత్రి అన్నారు.

వ్యవసాయ రిఫైనాన్సు కార్పొరేషన్ నూరు అన్నులు తెచ్చుకుని నిర్వహించుటకు వీలుగా కొన్ని సాగు పథకాలు రూపొందించుమని అనంతపురం జిల్లాపరిషత్ చైర్మన్‌కు తాము సూచించినట్లు కూడా మంత్రి చెప్పారు.

చచ్చినవారిరక్తం-బతికున్నవారికి ప్రాణదానం

బతికున్న వారిరక్తంకంటే శవరక్తం శ్రేష్ఠమైంది

హైదరాబాద్, జనవరి 9

బతికున్న వారి రక్తాన్ని నిలువచేసి అవసరమైనపుడు రోగులకు ప్రాణదానం చేసినట్లే, శవరక్తాన్ని గూడా నిలువచేసి వినియోగించటం సాధ్యపడుతుంది. అంతేగాదు బతికున్న వారికే రక్తంకంటే, శవరక్తమే శాస్త్రదృష్ట్యా ఆరోగ్యం దృష్ట్యా ఎన్నోరెట్లు మేలని ప్రయోగాల ద్వారా శాస్త్రజ్ఞులు ఋజువు చేశారు. రష్యా, జర్మనీ, అమెరికా, జపాన్ దేశాలలో శవరక్తాన్ని రోగులకు వినియోగించే పద్ధతి నేడు అమలులోఉంది.

ఎముకలు, నరాలు, కనుగుడ్లు సేకరించి నిలువచేసినట్లే శవరక్త నిధులు గూడా ఏర్పరుస్తున్నారు.

శవరక్తాన్ని వినియోగించే విషయంలో వైద్యశాస్త్రజ్ఞులు సాధిస్తూ ప్రత్యక్షముగా ఋజువు చేస్తున్నారు. తంతేరుతో మూర్ఛరమ్మ కాల్ని అడ్డుపెట్టి మతాధికారులు రాజకీయ ప్రముఖులు ప్రజలలో భయాన్ని చెరలల్లుతూ అపోహల్ని కలిగిస్తున్నారు, శవరక్త వినియోగాన్ని నిరసిస్తున్నారు. అందుకే ఇటీవల పశ్చిమజర్మనీలోని ఎల్ ఆఫ్ ఫిజీషియన్స్ పెసిడెంట్ ప్రపంచవైద్య సంఘ బోధాధికారి హాంబర్గులోని రాయల్ హాస్పిటల్ ఆఫ్ ఫిజీషియన్ అయిన డాక్టరు ఎర్నెస్టు ఫ్రోమ్, ప్రముఖ మతాధికారులకు రాజకీయ నేతలకు, వైద్య ప్రముఖులకు ఒక విజ్ఞప్తిచేశారు శవరక్త వినియోగములో ఎటువంటి సందేహాలకు తావులేని వైద్యశాస్త్రం సాధించిన ఈ అధునిక విజయాన్ని సత్యదృష్టితో పరిశీలించవలసిందని మనవి చేశాడు.

ఈ విషయముగా అయన "అర్జన్ వార్తలు-విశేషాలు" ప్రత్యేక వార్తా ప్రతినిధితో మాట్లాడుతూ శవరక్త వినియోగసిద్ధాంతాన్ని అనుసరించటానికి అభ్యుదయ దృక్పథంగల వైద్య ప్రముఖులు గూడా ఎందుకు వెనుకడుగువేస్తున్నారో అర్థంగావటం లేదన్నాడు. "రక్తం ప్రాణులకు అమూల్యమైన సేవలాంటిది, దాన్ని వృథాచేయకూడదు. వృథా గావిస్తే గూడదు. వైద్యశాస్త్రప్రమాణంలో ఉంటే మరణమైనా ప్రాణదానానికి వినియోగించటములో తప్పేమిలేదు అవసరమేమీ జరుగదు అని అంటూ బతికున్నవారి రక్తంకంటే ఎన్నోరెట్లు మేలయినదని ఎత్తిచెప్పాడు అది ఉపయోగకారని చెల్లడించాడు.

శవరక్తాన్ని ప్రత్యేకమైన పద్ధతులు లేకుండా రిఫ్రిజిరేటర్లలో ఎంతకాలమైనా నిలువ ఉంచవచ్చు. బతికున్నవారికన్నే రక్తాన్ని ఎక్కువ కాలం నిలువచేయటానికి కొన్ని ఇబ్బందులున్నాయి. అందుకుగాను కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్లు అవసరం.

బతికున్నవారు రక్తదానం చేసినపుడు, వారిలో ఏ విధమైన వ్యాధులున్నా, అని రోగికి సంక్రమించే అవకాశం ఉంది. కాని శవరక్తాన్ని వినియోగించటంవలన అటువంటి భయానికి తావులేదు

బతికున్నవారి రక్తాన్ని ఎక్కువ మోతాదుల్లో ఇవ్వటంవలన, రోగి కాలేయం ఇబ్బందిపడే అవకాశం ఉంది. శవరక్తాన్ని నిర్భయంతో ఎంతయినా ఇవ్వొచ్చు.

బతికున్నవారు ఎంత అధికంగా ఇచ్చినా, ఒక్కసారి 400 క్యూబిక్ సెంటిమీటర్ల రక్తంకంటే ఎక్కువ ఇవ్వలేరు. కాని శవం ఎక్కడి నుండి తన లోని రక్తాన్ని (5 నుండి 7 లీటర్ల వరకు) దానం చేయగలదు. ఈ రక్తాన్ని నిలువచేసి అవసరమైనప్పుడు వినియోగించవచ్చు.

మతాధికారుల సరసన్ని, రాజకీయ నేతల అడ్డంకుల్ని, శాస్త్రజ్ఞుల సందేహాల్ని దృష్టిలో నుంచుకొని, 'రష్యాలోవలె శవరక్త వినియోగాన్ని చట్టబద్ధం చేయటాన్ని నేను అంగీకరించను, రోగికి నష్టకలిగి అతని నిర్ణయానికి విరుద్ధంగా ఎట్టి పద్ధతి ధర్మం....' అంటాడు 'డాక్టర్ ఫ్రోమ్' అయన ఒక్క జర్మనీలోనే గాక, ఐరోపా దేశాలన్నిటిలోనూ సెలబ్రిటీగా ప్రసిద్ధి నొందాడు.

(యు. పి. ఎస్.)

బాల విహార్

ఇష్టదైవం

తెలుగువారి ఇష్టదైవం శ్రీరాముడు. అందువల్లే అందరం రామభక్తులమే. నగరాలు, పెద్ద పెద్ద పట్టణాలు, గ్రామాల్లో శ్రీ రామాలయాలు ఉండటం అటుంచి, పది కొంపలయినా లేని పల్లెలో కూడా రామ మందిరం ఒకటి ఉండి తీరుతుంది. ఏ ఇంటిలో నయినా సరే, రాముడు, రామచంద్రయ్య, రామయ్య, రామన్న, రామమూర్తి, శ్రీరామచంద్రమూర్తి, సీతారామారావు, సీతారామయ్య సీతారాము చంద్రమూర్తి, రఘురామయ్య, రఘురామారావు రఘువీరరావు, జానకిరామయ్య, సీతామహాలక్ష్మి, సీతమ్మ, సీతాలక్ష్మి, రామసీతమ్మ సీతాకుమారి, జానకి, మైథిలి అనే పేర్లు కలవాళ్ళు ఎందరో ఉంటూ ఉంటారు. అలాగే లక్ష్మణరావు, లక్ష్మయ్య, రామానుజరావు, రామానుజయ్య, రామానుజు అనే పేర్లుకూడా పెట్టుకున్నవాళ్ళుఎందరో ఉంటారు.

అంతేగాదు, శ్రీరామభక్తుడు హనుమంతుడుకూడా మనకు చాలా యిష్టం అందువల్లనే మనఇండ్లలో హనుమంతరావు హనుమయ్య, అంజనేయులు, అంజయ్య అనే పేర్లుకూడా పెట్టుకుంటూ ఉంటాం. పిల్లలు చిన్న పిల్లలను 'అ.జి' అని ముద్దుగా పిలుస్తూ ఉంటారు.

రామన్న పేట. లక్ష్మణపురి గూడెం, హనుమాజీగూడెం-ఇలా వీరి పేర్లతో ఊళ్లుకూడా వెలిశాయి.

ఎవరికయినా ఇద్దరు కవలపిల్లలు పుడితే రామలక్ష్మణులు అని పేర్లు పెడతారు. అందుకు కారణం వాళ్ళ ఇద్దరి భాతృస్నేహం అంత గొప్పది. అన్నదమ్ములు రామలక్ష్మణుల్లా కలసి కట్టుగా ఉండాలని మన పెద్దవాళ్లు కోరుకుంటూ ఉంటారు.

భగవంతుడు శ్రీరాముడుగా పుట్టినపుడు ఎలా నడచుకోవలసింది అయన జీవితంద్వారా చూపించాడం టారు. అందుకే అన్ని కష్టాలు పడ్డాడని తెలిసినా అయన తండ్రి వాగ్దానాన్ని నెరవేర్చాడు. సత్యాన్ని తప్పలేదు కష్టాలకు భయపడలేదు ధైర్యాన్ని విడనాడలేదు. వాగ్దానాలను నెరవేర్చాడు. ప్రజల సుఖం తనసుఖం అనుకుని చక్కగా పాలించాడు అందువల్లనే రామరాజ్యం అని ప్రసిద్ధయింది. శత్రువు బలవంతుడు కదా అని అయన భయపడలేదు మోసంచేసి శత్రువును అయించలచుకోలేదు. 'సత్యపరాక్రమం'తో జయించాడు. తమ్ముళ్లను గాఢంగా ప్రేమించాడు. తల్లులను, తండ్రిని, గురువులను పెద్దలను గౌరవించాడు. 'సీతారాముల ప్రేమ' అని చాలా ప్రసిద్ధి. భార్యాభర్తలు ఎలా ప్రేమించుకోవాలో వారిచూచి నేర్చుకోవాలని మన పెద్దలు చెబుతూ ఉంటారు.

అలాగే అన్నను ప్రేమించటంలో లక్ష్మణుడు మనకు ఆదర్శమూర్తి. అన్నతో చేరుకుంటూ అరణ్యాలలో, యుద్ధాలలో అనేక కష్టాలు పడ్డాడు తన సంసారం, సుఖం అటూ ఏమీ ఆలోచించలేదు. అంతా 'అన్నే' అనుకున్నాడు. అలాంటి వాడిముంటి వాళ్ళపోతే, మనం 'భాతృస్నేహం' ఎవరి నుంచి నేర్చుకోగలం?

సీత స్త్రీలందరికీ ఆదర్శగృహిణి.

ఇక హనుమంతుడు: హనుమాంతుడంటే అందరికీ ఇష్టం. మహాబలవంతుడయిన వాయుదేవుడి కొడుకు హనుమంతుడు అతను ఉయ్యాలలో ఊగే చిన్నతనంలోనే సూర్యుడ్ని పండు అనుకొని మింగబోయాడు: తరువాత చాలా బలవంతుడయ్యాడు. అందుకే వ్యాయామం చేసేవాళ్ళు, పహల్వానులు హనుమంతుడ్ని పూజిస్తారు. అతను పెళ్ళికూడా చేసుకోలేదు. సీత ఎక్కడుందో వెదికి చూసిరమ్మంటే లంకానగరాన్ని కాల్చి వచ్చాడు "చూసిరమ్మంటే కాల్చివస్తాడు" అని మన పెద్దలు, ఎవరయినా అప్పుడప్పుడూ మెచ్చుకుంటూ ఉంటారు. అంటే, హనుమంతుడ్ని మెచ్చుకున్నట్టుగా, వాడ్ని మెచ్చుకుంటారన్నమాట

హనుమంతుడు తెలివికి కత్తి పెట్టకుండా అలానికూడా చాలా మెచ్చుకోతగ్గవాడు. లక్ష్మణుడు యుద్ధంలో మూర్ఛపోయాడు. సంజీవి మొక్క కావలసి వచ్చింది. అది తేకపోతే లక్ష్మణుడు చనిపోతాడు. సంజీవి నిమిషాల్లో కావాలి. ఎవరూ వెళ్ళలేరు, తేలేరు. అప్పుడు హనుమంతుడు వొళ్ళు విదిలించుకొని, రాముడ్ని తలచుకొని, గద తీసుకొని ఆకాశంలోకి ఒక్క ఎగురు ఎగిరి, సంజీవిపర్వత మీదికి దూకాడు. కాని, అతనికి సంజీవిమొక్క ఎలా ఉంటుందో తెలియదు. గుర్తుతెలియని మొక్కను ఎంతసేపు వెతికినా ఏమిలాభం? ఆలస్యం అయిపోతుంది లక్ష్మణుడ్ని ఎలా గయినా బతికించాలి. "సరే, ఇక ఇలా కాదు" అనుకుని మొత్తం సంజీవి పర్వతాన్నే పెకలించి, ఒక్క క్షణంలో తీసుకెళ్ళి శ్రీరాముని పాదాల దగ్గిర ఉంచాడు. అందరూ ఆశ్చర్యపోయారు. సంజీవితో వైద్యంచేసి లక్ష్మణుడ్ని బతికించారు.

హనుమంతుడు ఎప్పటికీ చనిపోని చిరంజీవిట- ఒకప్పటికి బ్రహ్మకూడా అవుతాట్ట-

భీముడు చాలా బలవంతుడనని గర్వంగా ఉండేవాడుట- హనుమంతుడికి తమ్ముడివరసే అవుతాడుగా భీముడు-వాయుదేవుడి కొడుకు కావటంవల్ల వీడి గర్వం తగ్గించాలనుకుని హనుమంతుడు తన తోకను భీముడు వెళ్ళేదారికి అడ్డంగా వేసి ఉంచాట్ట. భీముడు తోవంగాపల్చి, గర్వంగా "ఏయ్ తోక తియ్యి" అన్నాడు- "నేను చాలా ముసలివాడిని నేను తోకను కదిలించలేక ఉన్నాను- కొంచెం అవతలకు నెట్టిపారేస్తే బాగుంటుంది" అన్నాట్ట. భీముడు మొదట కాలితో, తరువాత చేతితో తరువాత రెండు చేతులతో పల్లు బిగపట్టి తన బలమంతా ఉపయోగించికూడా హనుమంతుడి తోకను కదిలించలేకపోయాట్ట.

అప్పుడు అంతా తెలుసుకొని, తన గర్వానికి సిగ్గుపడి, అన్నను క్షమించమని ప్రార్థించాట్ట-

"అన్నయ్య"

చెకోస్లోవాకియా

(8వ పేజీ తరువాయి)

చ్చుకు. పెండరీ పాఠశాల విద్యార్థులకు వారికాలం దాదాపు 14 శాతమూ, విశ్వవిద్యాలయ, కాలేజీ విద్యార్థులకాలంలో 20 శాతమూ విరామకాలంగా వుంటుంది. కాలేజీ, యూనివర్సిటీ విద్యార్థులకు సాధారణంగా శని, ఆదివారాలు సెలవులుంటాయి

యువకులు కాలేజీలోగాని, విశ్వవిద్యాలయంలోగాని ప్రవేశించేటప్పుడు వారి అభిరుచులు యీ విధంగా వుంటాయి. 1 అంతా సినిమాలకు వెళ్తారు. 2 88 శాతం మంది నాటకాలకు వెళ్తారు. 3 ఇతరులు టెలివిజన్ కార్యక్రమాలు చూస్తారు. లేదా నలుగురూ చేరి కులాసాగా కబుర్లుచెప్పుకుంటారు. ఆటలకు వెళ్లుతారు. పుస్తకాలు, సినిమాలు క్రీడలు, టెలివిజన్ నాటకాలు మొదలైనవి వారి అభిరుచులు.

యువకులు ఎక్కువగా కవితా రచనలు, ఆధునిక సాహిత్యం చదువుతారు. చారిత్రక నవలలు, యాత్రా విషయక వ్యాసాలు, మరియు విజ్ఞాన గ్రంథాలు వారినట్టే ఆకర్షించడం లేదు. విద్యార్థులు సినిమాలలోకూడా, క్రైమ్ పిక్చర్లు, కామెడీలు ఎక్కువగా చూస్తారు; టెలివిజన్ కార్యక్రమాలలో కూడా అంతే. వారికి విజ్ఞాన విషయక కార్యక్రమాలలోఆసక్తి లేదు.

మహిళల సహకార సలహా సంఘంతొలిసమావేశం

సహకార సంఘాలలోని మహిళా ఉద్యోగులకు తర్పీదు నిచ్చుటకు నిర్ణయం

హైదరాబాదు, జన 9

మహిళా సహకార సలహా సంఘం తొలిసమావేశం శ్రీమతి శ్యామలాదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సంఘాన్ని హైదరాబాదు నేత్రదాన సహకార సంస్థవారు ఏర్పరచారు.

ఈ సమావేశానికి శ్రీమతులు ప్రేమలతా గుప్తా, సుశీలాదేవి - విద్యాలంకృత, అమాలమ్మ సాలేగం, శాంతాబాయి, శ్రీయుతులు కొంగర లక్ష్మణ బాపూజీ, జి. వెంకటస్వామి పాల్గొనారు.

సలహా సంఘ ఏర్పాటును శ్రీ కొండాలక్ష్మణ బాపూజీ వివరించారు. సహకార సంఘాలలో పనిచేస్తున్న మహిళలకు సహకార సంఘ విషయాలలో తర్పీదునిచ్చాలని. నగరములోని మహిళా సహకార సంఘాల అధ్యక్షుల సమావేశాలు ఏర్పరచి సహకార విధానములోని ప్రముఖులచే ఉపన్యాసాలు ఇప్పించాలని తీర్మానించారు.

స్త్రీలలో సహకారోద్యమ వ్యాప్తికి కృషి చేయుటకూ, తర్పీదు కార్యక్రమాలను నిర్వహించుటకూ యిద్దరిని నియమించాలనికూడా తీర్మానించారు.

ప్రేక్షకులకు గమనిక

1966 సం॥ జనవరి 10, 11, 12 తేదీలలో ప్రభాత్ టాకీస్ మరమ్మతులు చేయుటవల్ల మూసియుండును.

ప్రభాత్ టాకీస్ మేనేజిమెంటు

జి.డి.ఆర్.ఫిలిమ్స్ (జర్మన్ డెమాక్రెటిక్ రిపబ్లిక్)

నేటి నుండి 13-1-66 వరకు

10-1-1966....సోమవారం } సింగింగ్ రింగింగ్ థ్రీ

11-1-1966 .... మంగళవారం } ది డెవిల్ ఆఫ్ ది మిల్ హిల్

12-1-1966 .... బుధవారం
13-1-1966 .... గురువారం } ది కోల్డ్ హార్ట్

అన్ని రంగులలో

పై చిత్రములతో పాటు లొంగాయి, ఢిల్లీ, మద్రాసులలో జరిగిన చిత్రోత్సవాలలో ప్రేక్షకులచే ప్రముఖంగా ఆకర్షించబడిన: కలర్ డాక్యుమెంటరీలు: తూర్పు జర్మన్ కొరుల జీవితాన్ని చిత్రీకరించిన చిత్రం కూడా ప్రదర్శింపబడుచున్నది (అన్నిరోజులలో)

లిబర్టీ- లక్షీబాగ్, హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-00.

ప్రతిరోజు జర్మన్ క్రీడల డాక్యుమెంటరీకూడా చూపించబడును.

ప్రేక్షకులకు

సతీ సక్కుబాయి చిత్రం ప్రస్తుతం ప్రదర్శింపబడుతున్న రాహత్‌మహల్ టాకీసులో నేడు మొదటి రెండు ఆటలందు సతీ సక్కుబాయిగా నటించిన ప్రఖ్యాత సినీతార అంజలీదేవి స్టేజిమీద ప్రేక్షకులకు కన్పిస్తారు.

15 వ మహత్తర వారం

ప్రేక్షకుల కోర్కెపైన సతీ సక్కుబాయ్ చిత్రం రాహత్ మహల్‌లో 12-1-66 వరకు ప్రదర్శింపబడును.

రాహత్ మహల్ ముషీరాబాద్, హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

నేడే చూడండి!

కిక్కిరిసిన ప్రేక్షకులచే నడుచుచున్నదీ

సాగర్ కమల్ అంజలి
సాగర్ కమల్ అంజలి

హైదరాబాద్ చాదర్ ఘాట్, హై సికింద్రాబాద్

సాగర్, అంజలిలో ప్రతిరోజు 4 ఆటలు:
ఉ॥ 10-30, 2-15, 6-00, 9-30

కమల్ టాకీస్‌లో 4 రోజులు మాత్రమే.
ప్రతిరోజు 8 ఆటలు: 2-15, 6-00, 9-30

—వాణి రిలీజ్

6వ సంయుక్త వారం

ఆనంద్ గౌరి ఫిలిమ్స్ సమర్పించు పద్మిని పిక్చర్స్:

కథానాయకుడు కథ

(ఈస్ట్‌మన్ కలర్) (తెలుగు)

దర్శకత్వం: వి. ఆర్. పంతులు
సంగీతం: కోదండపాణి

కా॥ యం. జి. రామచంద్రన్, నంబియార్, అందాల నాట్యతార అయ్యలిత, యల్. విజయలక్ష్మి.

అశోక్- హైదరాబాద్

రోజు 8 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు 8 వ వారం: శ్రీనివాస్- (వరంగల్)

—పూర్ణా రిలీజ్

Edited printed and published by N. Narsimha Reddy at the Golkonda Publications Ltd. Golkonda printing Press Hyderabad